సొంతనిధులతో సభా ప్రాంగణాన్ని నిర్మించిన మాజీ సర్పంచ్ సతీష్ పవన్

ప్రారంభించిన సర్పంచ్ జీలుగు కవిత

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ జీలుగు సతీష్ పవన్ 1,50,000 రూపాయలతో తన తల్లి జ్ఞాపకార్థం జీలుగు వీరమని సభ ప్రాంగణం ఏర్పాటు చేయగా, గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా సర్పంచ్ జీలుగు కవిత సతీష్ పవన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ, ప్రధానోపాధ్యాయురాలు,, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర్ల జహంగీర్, వార్డ్ మెంబర్ల నారి కడుపు జంగమ్మ, తండ లక్ష్మి, మంగ కవిత, ఉడుదయ అజయ్, కో ఆప్షన్ సభ్యులు బాలస్వామి, ములుగు వెంకటేశం, బిజ్జాల కృష్ణమూర్తి, బీశ కృష్ణమూర్తి, యువకులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే ఉత్తమం...

- ఉమెన్ పిఎస్ ఎస్సై అశోక్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

చిన్న చిన్న మనస్పర్థల కారణంగా బంధాలను దూరం చేసుకోవద్దని ఉమెన్ పీస్ ఎస్సై అశోక్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్ లో 845 కుటుంబాలకు కౌన్సిలింగ్ లు నిర్వహించి 744 కుటుంబాలను రాజీ చేసినందుకు కృషి చేశారు. జిల్లా తరపున ప్రతిభ కనబరిచినందుకు గాను ఎస్సై అశోక్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీసీపీ కె నారాయణరెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

మోడీని గద్దె దింపుతాం..!

- కదిలిన రైతన్నల దండు...
- కిలోమీటర్ పొడువున్నా ట్రాక్టర్లతో రైతు ర్యాలీ
- మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అఖిలభారత కిసాన్ సభ (రైతు సంఘం) ఆధ్వర్యంలో చేపట్టిన ట్రాక్టర్ల రైతు ర్యాలీ విజయవంతమైంది. నియోజకవర్గ వ్యాప్తంగా రైతన్నలు ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. కిలోమీటర్ పొడుగునా టాక్టర్లు ప్రదర్శన చేశారు. ప్రతి ట్రాక్టర్‌పై రైతు జెండా అయినా ఆకుపచ్చ జెండాలతో ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనను ఆ సంఘం జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఆ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి





మల్లారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్‌చౌక్ మీదుగా ఈగలగూడెంలోని సుందరయ్య చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సుందరయ్య విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ట్రాక్టర్ల ర్యాలీతో పట్టణంలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. రైతన్నలు కన్నెర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయనే విధంగా రైతు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడంతో నియోజవర్గవ్యాప్తంగా చర్చనీయంగా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తే మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మూడు వ్యవసాయ రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని, రైతుల ఆందోళనతో మూడు ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. ఆ చట్టాలు రద్దు సమయంలో మోడీ రైతులకు ఇచ్చిన 9 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో కనీసం మద్దతు ధర చట్టం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతు అప్పులను మాఫీ చేయాలన్నారు. రైతులు పండించిన పంట మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కనీసం మద్దతు ధర చట్టంతోపాటు రైతులకు బోనస్‌అందించి ఆదుకోవాలన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించే ఆలోచనలను మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలు పురుగుల మందులను అరికట్టి నాణ్యమైన విత్తనాలను అందించాలన్నారు. సబ్సిడీపై యూరియా, విత్తనాలు ఇవ్వాలన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్ల నిండిన రైతులందరికీ రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. అన్ని రకాల పంటల సాగు కోసం రైతన్నలను అధికారుల ద్వారా ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. సకాలంలో పంట రుణాలు అందించి వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వాలు సహకరించాలన్నారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని, పది లక్షల మంది రైతులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చలో ఢిల్లీకి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ముడావత్ రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పాతూరి శశిధర్‌రెడ్డి, చౌగాని సీతారాములు, వినోద్‌నాయక్, పాల్వాయి రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, పరశురాములు, ఆయూబ్, ఎండీ. అంజద్, గోవర్ధన, సైదమ్మ, పిల్లుట్ల సైదులు, కందుకూరి రమేష్‌బాబు, కోడిరెక్క మల్లయ్య, బాబునాయక్, సైదా నాయక్, వెంకన్న, విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య, సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జ్వాలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ- చిట్యాల టౌన్

కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం నాడు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ ల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని జండా ఊపి సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామన్న ప్రధాన మంత్రి మోడీ అదే విధానాలను అనుసరిస్తూ వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగి అప్పులతో ఆత్మహత్య లు చేసుకుంటున్నారని అన్నారు. పేద ప్రజలు, రైతు లు రోజు రోజుకూ మరింత పేదలుగా మారుతుంటే అదానీ, అంబానీ వంటి పారిశ్రామిక వేత్తల ఆస్తులు రెండు వందల రెట్లు పెరిగి ప్రపంచ కుబేరుల వరుసలో మొదటి, రెండవ స్థానాలకు ఎగబాకారని చెప్పారు. ప్రజల ఆస్తులు ఐన రైల్వే, విమాన యానం, ఓడ రేవులు, యల్ ఐ సి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌక గా అమ్ముతున్నారని విమర్శించారు. దేశ వ్యాప్తంగా రైతు లు జరిపే ఆందోళనలు, పోరాటాలకు మద్దతుగా ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న రైతులకు, ట్రాక్టర్ యజమానులకు సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి భువనగిరి రోడ్, పోలీస్ స్టేషన్ చౌరస్తా, జాతీయ రహదారి వెంబడి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పామనుగుల్ల అచ్చాలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు అరూరి శీను, నెలికంటి నర్సింహ, రుద్రారపు



పెద్దులు, మెట్టు నర్సింహ, పరమేష్, కత్తుల లింగస్వామి,శీలా రాజయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, కందుల అనిత, పంది నరేష్, శంభయ్య, రుద్రవరం మహేష్, గోకుల వెంకట్ రెడ్డి, గ్యార ఇస్తారి, రెమిడాల గట్టయ్య, కోనేటి రాములు, మల్లేష్, యెల్లంల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడీది మోసపూరిత ఆలోచన

- బీజేపీ పాలనలో రైతు జీవనోపాధి ధ్వంసం
- రైతులు ఏకమైతే మోదీ ప్రభుత్వం పతనం
- మోటర్లకు మీటర్లు పెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం నేతలు బొంతల చంద్రారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో భారీ ట్రాక్టర్ పరేడ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్రంలో మోడీ ప్రభుత్వం మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన 3 నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు సిద్ధపడుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ప్రకటించి, రైతు విమోచన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టాలను రద్దుచేసి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ ఎస్‌కేఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గురువారం జిల్లా కేంద్రంలో దాదాపు 1000 ట్రాక్టర్లపై జాతీయ జెండా పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై బీటీఎస్, భాస్కర్ టాకీస్, రాష్ట్రపతి రోడ్డు మీదుగా గడియారం సెంటర్‌కు చేరుకొని అక్కడి నుండి హైదరాబాద్ రోడ్డు వివేకానంద బొమ్మ నుండి తిరిగి రామగిరి మీదుగా బస్టాండ్ నుండి మేకల అభినవ్ స్టేడియం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి వారు మాట్లాడారు. రైతుల పోరాటంతో వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ తన చిత్తశుద్ధిని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలతో వ్యవసాయరంగం నిర్వీర్యమై రైతులు మరింత నష్టపోతారని తెలిపారు. దీనిపై దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. వీటిని రద్దు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించినా ఆచరణలో అమలు కావడంలేదన్నారు. పెట్టుబడిదారి, పారిశ్రామిక, కార్పొరేట్, భూస్వామి వర్గాలకు లబ్ది చేకూర్చేలా విధానాలను అనుసరిస్తూ, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని మోడీ ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాలతో రైతులు దివాలా తీస్తున్నారన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న





పాలకులు ఖర్చును రెట్టింపు చేశారనన్నారు. దేశంలో సంపన్నులకు 11 లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేసిన సర్కారు 16 కోట్ల మంది రైతులకు ఎనిమిది లక్షల రూపాయల రుణాలు అందించలేకపోతున్నదని విమర్శించారు. రైతులకు పీఎం ప్రనామ్ పేర 70,000 కోట్ల రూపాయల భారం వేసిందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను యాచకులుగా తయారు చేయడం సరికాదని ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, ప్రధానంగా రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు బడ్జెట్‌లో నిధులు, ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పంట బీమా పథకం అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఏక కాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. దేశ సంపదను సృష్టించే రైతులను, కౌలు రైతులను విస్మరించడం తగదన్నారు. వ్యవసాయంపై అనుబంధ రంగాలు, చిన్న వ్యాపారులు ఆధారపడి ఉన్నారని, కేంద్రం విధానాల కారణంగా ఈ రంగాలు సంక్షోభంలోకి వెళ్లడంతో మెజార్టీ ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి వ్యయంపై 50శాతం అదనంగా కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతులు ఏకమైతే మోడీ ప్రభుత్వం పతనం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, మహమ్మద్ సలీం, తుమ్మల పద్మ, మల్లం మహేష్, నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కొండ వెంకన్న, జిల్లా అంజయ్య, భీమగాని గణేష్, బొల్లు రవి, పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి మల్లారెడ్డి, వెంకన్న, మధుసూదన్ రెడ్డి, లింగయ్య, చిలక రాజు బిక్షం, సీతారాంరెడ్డి, కుర్రాల భూపాల్, నరసింహ, బ్రహ్మానందరెడ్డి, గుణాల పూరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

స్వామినాథన్ సిఫారసులను అమలుచేసి రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించే చట్టం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ఎంసి) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డు వద్ద వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వందలాది ట్రాక్టర్స్ ర్యాలీని ఆమె ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పంటల ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడిలో 80శాతం కూడా రైతులకు రాక రుణగ్రస్తులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల అన్ని రకాల రుణాలను రద్దు





చేయాలని డిమాండ్ చేశారు. రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మట్టిపల్లి అంజయ్య ,సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ ,ఎంసిపిఐయు జిల్లా నాయకులు ఏపూరి సోమన్న మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లకింపురి ఖేరి జిల్లాలో తికోనియా గ్రామంలో దేశ హోం శాఖ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుట్రతో వాహనాన్ని రైతులపైకి తోసి నలుగురు రైతులను ఒక జర్నలిస్టులను చంపారని అన్నారు. అజయ్ మిశ్రా ను వెంటనే అతన్ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి జైలుకు పంపించాలని కోరారు. సంవత్సరం పాటు రైతులు ఉద్యమం చేసిన సందర్భంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 60 సంవత్సరాలు దాటిన చిన్న ,సన్న కారు రైతాంగానికి ,మధ్యతరగతి రైతులకు, వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు, చేతి వృత్తిదారులకు నెలకు రూ. 5000 లపింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ా కొత్త బస్టాండ్ వద్ద జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి , సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించారు. ౦తు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, బహుజన కూలీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ చామకూరి నరసయ్యఆయా సంఘాల జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి ,కాకి మోహన్ రెడ్డి ,కోట గోపి ,చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత, రామోజీ ,ఎర్ర అఖిల్, భయ్యా లింగయ్య, భాను ప్రసాద్ ,బాలస్వామి, పాలకూరి బాబు ,మేదర మెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కందాల శంకర్ రెడ్డి ,పోలే బోయిన కిరణ్ ,కునుకుంట్ల సైదులు, సింహాద్రి, పాలకూరి బాబు, బెల్లంకొండ సత్యనారాయణ ,నారాయణ వీరారెడ్డి, మందడి రామ్ రెడ్డి, షేక్ సైదా, అనంతుల మల్లేశ్వరి, చామల అశోక్ ,బూర వెంకన్న, ఎల్గూరి గోవింద్, మేకన బోయిన సైదమ్మ ,రెవిడాల రాజు ,తొట్ల ప్రభాకర్, గోపగాని రవి ,జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, పల్లా సుదర్శన్, దంతాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-మునుగోడు

రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘం (సీపీఐ(ఎం)) రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, రైతు సంఘం (సీపీఐ) రాష్ట్ర కమిటీ నాయకులు నెల్లికంటి సత్యం, అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో ట్రాక్టర్, వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, పార్లమెంట్లో చట్టం చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటినచిన్న, సన్న, మధ్యతరగతి రైతులకు, వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు, చేతి వృత్తుదారులకు ఐదువేల రూపాయల పెన్షన్ నిర్ణయించి, అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును రైతులకు వ్యతిరేకంగా బిల్లును ప్రవేశపెట్టారని, తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ పంటల ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడిలో 80 శాతం కూడా రైతులకుదిగుబడి రాక, రైతులుఅప్పుల పాలవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కేంద్ర



ప్రభుత్వానికి కోరారు. కౌలు రైతులకు రైతుబంధును వర్తింపజేయాలని, రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం, రైతు సంఘం జిల్లా నాయకులు మందడి నరసింహారెడ్డి, బొల్గురి నరసింహ, బండమీది యాదయ్య, మందుల పాండు, అచ్చనగోని గాలయ్య, చాపల శీను, లాలు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులునాంపల్లి చంద్రమౌళి, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎం.భరత్, రైతు సంఘం జిల్లానాయకులు సాగర్ల మల్లేష్, వేముల లింగస్వామి, యాట యాదయ్య, యాస రాని శ్రీను, ఏర్పుల యాదయ్య, జెర్రిపోతుల ధనంజయ్య, వరికుప్పల ముత్యాలు, ఉప్పునూతల వెంకటయ్య కొట్టం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం జైని మల్లయ్య గుప్తా ఆశయంతో కవులు ముందుకు సాగాలి



- ప్రముఖ కవి ఎండి.ఫసియోద్దీన్

నవతెలంగాణ - భువనగిరి

బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంను మతోన్మాద శక్తులు మతోన్మాద ముసుగులో రాజ్యాంగ హక్కులను హరించాలని అనేక రకాల ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ రక్షణ కోసం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు జైని మల్లయ్య గుప్తా ఆశయంతో ముందుకు సాగాలని ప్రముఖ కవి ఎండి.ఫసియోద్దీన్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య (పి.యస్) అధ్యయన వేదిక ,ఆవాజ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వర్తక సంఘంలో పిఎస్ అధ్యయన వేదిక కన్వీనర్ కల్లూరి మల్లేశం అధ్యక్షతన తెలుగు, ఉర్దూ భాషలలో "రాజ్యాంగ పరిరక్షణ" అనే అంశం మీద జరిగిన కవి సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా రాజ్యాంగ హక్కులను హరించాలని ఆలోచన రానివ్వకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించే విధంగా ముందుకు సాగాలని, ఎంతోమంది మహనీయుల ఆత్మ బలిదానాల వల్లే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. పౌరుల హక్కుల కోసం భారత రాజ్యాంగంలో పౌర హక్కులకు సంబంధించిన కొన్ని అంశాలు మతోన్మాదం ముసుగులో తొలగించాలని కుట్ర జరుగుతుందన్నారు. దీనిని కవులు, మేధావులు, అభ్యుదయవాదులు వ్యతిరేకించాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవులు డి.బలనర్సయ్య, దండెమూడి శ్రీచరణ్, పి చెన్నయ్య, పల్లెర్ల రమేష్, ఎస్ కే. లతీఫ్, గద్దె నర్సింహ, బట్టు రామచంద్రయ్య, జైని రవీందర్, కాచరాజు జయప్రకాష్,



జె. మహేందర్, ప్రజా సంఘాల నాయకులు ఎండి.జహంగీర్, బట్టుపల్లి అనురాధ, గడ్డం వెంకటేష్, మాయ కృష్ణ, ఈర్లపల్లి ముత్యాలు, నర్సమ్మ, వడ్డెబోయిన వెంకటేష్, సలీం పాల్గొన్నారు.

మోడీ పాలనలో అన్నదాతల ఆకలి చావులు

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

ప్రధాని నరేంద్ర మోడీ పాలన కాలంలో అన్నదాతల ఆకలి చావులు తప్పడం లేదని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నకిరేకల్ పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, స్కూటర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 8 ఏండ్ల పాలనా కాలంలో దేశవ్యాప్తంగా 4.5 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం, రైతుల ఆత్మహత్యల నిరోధక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని వివరించారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ



వెంకట్‌గౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు, శాలిగౌరారం, కేతపల్లి మండలాల కార్యదర్శిలు చలకాని మల్లయ్య, సీహెచ్.లూర్దు మారయ్య, రైతు సంఘం నాయకులు మర్రి వెంకటయ్య, యానాల కృష్ణారెడ్డి, కే.రామస్వామి, సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, బహు రోజు ఇందిర, పుట్ట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో గురువారం 12,8,4వ వార్డుల్లో అండర్ డ్రెయినేజీ పనులకు, సర్పంచ్ సికీల మెట్ల శ్రీహరి ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేష్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పరగొని సంజీవ,ఎంపీటీసీ సభ్యులు బచ్చున గాలయ్య,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉప్పరగొని యాదయ్య సురపల్లి జవహర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదం

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఉద్యోగస్తులో స్నేహం భావం పెంపొందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, పట్టణ అధ్యక్షులు టీ. గంగపుత్ర సైదులు, కార్యదర్శి మసూద్నాచారి, అజీముద్దీన్, ఎన్ఎస్పీ ఈఈ కర్నాకర్, హబీబ్, నుస్రత్ అలీ, జాని పాషా, కృష్ణనాయక్, ఏవో కళ్యాణ్ చక్రవర్తి, తహసీల్దార్ అనిల్కుమార్, శేఖర్‌రెడ్డి, హాజీ, సోమలనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పులిచర్ల గ్రామంలో జీఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్ఆర్ఐ గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఆర్ఆర్ ఫౌండేషన్ నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు మోర మధుయాదవ్, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, గ్రామ సర్పంచ్ సైదమ్మ నాగయ్యయాదవ్, గ్రామ కార్యదర్శి నాగరాజుయాదవ్, వార్డు మెంబెర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు కష్టజీవులు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలో సీపీఐ(ఎం) అమరవీరులు పామనుగుల్ల జయమ్మ, ఏర్పుల లింగయ్యల స్మారకార్థం నిర్మించే నూతన భవన నిర్మాణ పనులను ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రారంభించారు. చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్, ఎంపీటీసీ మెంబర్ వడ్డెపల్లి లక్ష్మిపతి, పజ్జూరి అజయ్‌రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవులు ఉన్నంత కాలం కమ్యూనిస్టులు ఉంటారన్నారు. ప్రజల కష్టాలను నిరంతరం పట్టించుకునే వారు కమ్యూనిస్టులే అని, ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చినా సీట్లు, ఓట్లు తగ్గినా పేదలకు కమ్యూనిస్టు పార్టీలు అవసరం అని చెప్పారు. ఎన్ని కష్టాలు వచ్చినా వారు నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండా పట్టి కడవరకు వదిలిపెట్టని వారని జయమ్మ, లింగయ్యల సేవలను కొనియాడారు. వారి స్మారకార్థం నిర్మించే నూతన భవన నిర్మాణ పనులకు అవసరమైన సహాయ సహకారం అందిస్తామని ముందుకు వచ్చిన గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్, ఎంపీటీసీ మెంబరు వడ్డేపల్లి లక్ష్మిపతి, నాయకులు పజ్జూరి అజయ్‌రెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, జిట్ట సరోజ, పామనుగుల్ల అచ్చాలు, పార్టీ మండల నాయకులు శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, నకిరేకంటి రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కట్ట వెంకటేశం, కొమ్మనపల్లి గోపాల్, పామనుగుల్ల దశరథ,కంప మల్లయ్య, కోగూరు మారయ్య, ఏలం ఎల్లయ్య, చంద్రమౌళి, క్రిష్ణయ్య పర్వతాలు, నర్సింహ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు నేటికీ అందలేదు

- ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

రాజ్యాంగఫలాలు నేటికీ అందలేదని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1949లో రాజ్యాంగం వ్రాసుకున్నప్పటికి 1950లో మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా రాజ్యాంగం ప్రకారం అన్ని ఫలితాలు ప్రజలకు చేరక పోవటం చాలా శోచనీయమని, అమలు చేయని రాజ్యాంగాన్ని తగలబెట్టిన దానితో సమానమని ఎంతో ఆవేదనతో ఆనాడు అంబేద్కర్ వాపోయారని చెప్పారు. ఇప్పటికి రాజ్యాంగం అవతరించి ఏడు దశాబ్దాలు దాటినా ఆ స్ఫూర్తిని పాలకులు విస్మరిస్తూనే ఉన్నారన్నారు. ప్రజలందరికి ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరగాలని ప్రతిపాదించిన భారత రాజ్యాంగం అంటే ఓ పుస్తకం మాత్రమే కాదు అది దేశానికి మార్గదర్శి, దిక్సూచి, అది చూపిన మార్గాన్ని అనుసరించడమే పాలక వర్గాల బాధ్యతన్నారు. రాజ్యాంగం గురించి సూక్తులు వల్లిస్తున్న ప్రస్తుత కేంద్ర బీజేపీ పాలకులు రాజ్యాంగ పీఠకను రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగన్ని పరిరక్షించే మహోన్నతమైన బాధ్యతను ప్రతి పౌరుడు కర్తవ్యంగా తీసుకోవాలన్నారు. దేశాన్ని మతోన్మాద ఫాశిస్ట్ శక్తుల నుండి కాపాడాలన్నారు. ట్రస్ట్ కార్య నిర్వాహక కార్యదర్శి నర్సిరెడ్డితో పాటు నారి ఐలయ్య, పీ.నాగార్జున, బండా శ్రీశైలం, సీహెచ్.లక్ష్మీనారాయణ, ప్రభావతి, సయ్యద్ హాశం, పొట్టబత్తిని యాదగిరి, పీ.శంకర్, తుమ్మల పద్మ, భూతం అరణ, బీ.రవి పాల్గొన్నారు.

కార్మికుల భవిష్యత్తు నిధిపై నేడు కామినేనిలో గ్రీవెన్స్‌డే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కార్మిక,ఉపాధి ,మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోనిధి ఆప్కే నికట్ 2023 కార్యక్రమంలో భాగంగా నేడు స్థానిక కామినేని వైద్య విద్య కళాశాల ఆడిటోరియంలో కార్మికుల భవిష్యత్తు నిధిపై గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్టు జిల్లా కోఆర్డినేటర్ మామిడి దేవేంద్ర పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...ఈ కార్యక్రమంలో కార్మికుల భవిష్యత్తు నిధిపై, పెన్షన్‌పై ఫిర్యాదులు తీసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం లేదా ఉన్నత అధికారులకు నివేదికను పంపడం జరుగుతుందన్నారు. కార్మికులు ఈ అవకాశాన్ని ఉదయం 9.15 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో ఒకేసారి భారత ప్రభుత్వం కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కమిషనర్ ఎం .దుర్గాప్రసాద్ హాజరవుతున్నట్లు తెలిపారు.




వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పాఠశాలలో చేరిన చిన్నారులకు ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ ఓనమాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ ,డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

నవతెలంగాణ-దేవరకొండ



అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రవీంద్ర నాయక్ తండాలో రూ. 5 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, సిరందాసు కృష్ణయ్య, టివిఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ గిమ్లు బల్లియ నాయక్, పాత లావత్ పద్మ దస్రు, ఎన్ని మాల నిర్మల ,నాగవరం ప్రభాకర్ రావు, రేణు గౌడ్, కృష్ణ, గోపాల్ ,పంచాయత్ రాజ్ ఏఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE NALGONDA DISTRICT: AT: DEVARAKONDA
O.S.NO. 307 OF 2022

Between:
Smt. Jakkula Jangamma
and another ...Plaintiffs
AND
Narimalla Ramulamma
and others ...Defendants

To.
1. Thokala Aayanna, S/o. Late. T. Sayanna, Aged: Major, Occ: Agriculture. R/o. Yerugandla Pally Village of Marriguda Mandal, Nalgonda district.
2. Thokala Shekar, S/o. Late. T. Kashaiah, Aged: major, Occ: Not Known, R/o. Yerugandlapally Village, Marriguda Mandal, Nalgonda district.

...Defendant No. 7 & 11.

Please take notice that the above-named plaintiff has filed the above suit for partition and separate possession in respect of suit schedule property i.e, all the agriculture land in Sy. No. 389 admeasuring. Ac. 2-22 gts and land in Sy. No. 427 admeasuring Ac. 0-18 Gts, total admeasuring of Ac. 3-00 Gts situated at Yerugandla pally Village of Marriguda Mandal, Nalgonda District and the same is bounded by NORTH : Land of Panga Sathaiah and others, SOUTH: Gutta, EAST: Land of Madem Jangaiah & others, and WEST: Land of Thokala Kashaiah & others. Further, the said suit stands posted to 08/02/2023 for your notice and appearance.

Therefore, please make it to be convenient to present on 08/02/2023 before the Hon ble court at 10.30 AM either in the presence or through an advocate to defend your case. Otherwise, the matter will be heard and decided in your absence.

//By order of the Court//

A. Ranga Reddy
J. Srisailam
Advocates
Mob.9494247696.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ కాసాని వెంకన్న తండ్రి యాదయ్య అనబడే యాదగిరి, నివాసం:14-521, శాంతినగర్, మిర్యాలగూడ పట్టణం, నల్లగొండ జిల్లా. గారి సూచనల మేరకు ఈ దిగువ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది.

శ్రీ కాసాని వెంకన్న గారు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని 1. కాసాని దుర్గమ్మ భర్త యాదయ్య అనబడే యాదగిరి 2. కాసాని నాగలక్ష్మి తండ్రి యాదయ్య అనబడే యాదగిరి 3. కాసాని కల్పన తండ్రి యాదయ్య అనబడే యాదగిరి, మిర్యాలగూడ పట్టణం గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెంబర్.5252/2017 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయము మిర్యాలగూడ ద్వారా పొందినారు. ఇట్టి దాక్యుమెంట్‌కు లింక్ దాక్యుమెంట్ అయిన రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెంబర్. 1420/1998 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము, మిర్యాలగూడకు సంబంధించిన స్థిరాస్తిని కాశం యాదయ్య తండ్రి లింగయ్య నివాసం: మిర్యాలగూడ పట్టణం గారు మంగా వెంకటయ్య తండ్రి రామస్వామి గారి నుండి కొనుగోలు చేసినారు.

నా క్లయింట్ యొక్క సదరు లింక్ దాక్యుమెంట్ ఒరిజినల్ సేల్ డీడ్ నెం.1420/1998 స.రి.కా. మిర్యాలగూడ దాక్యుమెంట్‌ను నా క్లయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము,మిర్యాలగూడ వద్ద పోగొట్టుకున్నారు. అట్టి లింకు దాక్యుమెంట్‌ను ఎంత వెతికిననూ దొరకలేదు. అట్టి లింక్ దాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో నా క్లయింట్‌కు తిరిగి ఇవ్వగలరు.

నా క్లయింట్ సదరు షెడ్యూల్ ఆస్తిని ఏదైనా బ్యాంక్‌లో పెట్టి లోన్ పొందుటకు ప్రయత్నించుచున్నారు. కావున ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా, ఎటువంటి అభ్యంతరములు అయినా వున్నచో, ఇట్టి ప్రకటన వెలువడిన (7) వారం రోజులలో ఈ క్రింది అడ్రస్‌కు లిఖితపూర్వకముగా ,తగిన సాక్ష్యాధారములతో తెలియజేయగలరు. గడువు లోపల ఎటువంటి అభ్యంతరములు రాని యెడల నా క్లయింట్ బ్యాంక్ నుండి ఋణం పొందుటకు ముందుకు సాగెదరు గడువు తదుపరి వచ్చే అభ్యంతరములు పరిశీలించబడవు.

షెడ్యూల్ ఆస్తి: నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్, వారి మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, నల్లగొండ జిల్లా,మిర్యాలగూడ రెవిన్యూ మండలం, మిర్యాలగూడ మున్సిపాలిటి, మిర్యాలగూడ పట్టణ శివారులోని బ్లాక్ నెంబర్ 14 యందలి ఖాళీ స్థలం సర్వే నెంబరు 896 యందలి మింజుంలే విస్తీర్ణం 181 1/2 చదరపు గజములు కలిగి వున్నట్టి దానికి హద్దులు:

ఉత్తరం: గడ్డం లింగయ్య స్థలము
దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల ప్లాట్ రోడ్
తూర్పు: ప్లాట్ రోడ్
పడమర: గుడిశె పద్మ

ఇట్లు
పుట్లూరు పుల్లారెడ్డి
న్యాయవాది
ఇం.నెం.1-189, కోర్టు ఎదురుగా,
విద్యానగర్, మిర్యాలగూడ.
సెల్: 9394621775.

తేది:26.01.2023
మిర్యాలగూడ.

ప్రపంచంలోకెల్లా గొప్పది మన రాజ్యాంగం

- ముఖ్యమంత్రి సారథ్యంలో అనేక
- వినూత్న సంక్షేమ పథకాల అమలు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ కలెక్టరేట్‌లో...

ప్రపంచంలోకెల్లా గొప్పది మన భారత రాజ్యాంగమని, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశంను నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు సారథ్యంలో ప్రజల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న పథకాలు అమలు చేస్తున్నారని, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఈ



నల్లగొండ కలెక్టరేట్‌లో...

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా ఎస్పీ రెమో రాజేశ్వరి, అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, భాస్కరరావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

గణతంత్ర దినోత్సవ వేడుకలను నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి జాతీయ పథకాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాలో అధికారులు, నాయకులు గురువారం జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. కోర్టు భవనంలో జిల్లా జడ్జి జగ్జీవన్‌కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రేమా రాజేశ్వరి పోలీస్ గౌరవ వందన స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే ప్రసాద రావు, ఎస్‌బీ డీఎస్పీ మొగిలయ్య, నల్లగొండ డిఎస్పీ నరసింహారెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ సురేష్ కుమార్, సీఐలు చంద్రశేఖర్ రెడ్డి, రౌతు గోపి,ఆది రెడ్డి, శ్రీను, ఆర్. ఐలు నరసింహచారి, స్పర్జన్ రాజ్, హరిబాబు, సంతోష్, శ్రీను, నరసింహ, కృష్ణరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో బొల్లారం బిక్షపతి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ లచ్చు నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో డిసిహెచ్ మాతృనాయక్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు . వ్యవసాయ శాఖ కార్యాలయంలో జి డి ఏ సుచరిత జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి బాలమ్మ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి సిబ్బంది కట్ట నాగయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ



నల్లగొండ రెడ్‌క్రాస్ కార్యాలయంలో..

కార్యాలయంలో డీఎస్పీ నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేవీ.రమణచారి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రౌతు గోపి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మీ నరసయ్య, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఏఎస్ఐ ఎంఎం రాజు, సిబ్బంది పాల్గొన్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ నాగార్జునరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బండ కవిత, సిబ్బంది పాల్గొన్నారు. ఎండిఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనిమదే సుమన్ సిబ్బంది పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్



నల్లగొండ జిల్లా కారాగారంలో...

బండ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మీద వార్డుల కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం బాలసదనం మహిళా శిశు వికలాంగుల హాస్టల్‌లో అనాథ విద్యార్థి విద్యార్థులకు చాక్లెట్స్ దుప్పట్లు హైజెనిక్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ డాక్టర్ పుల్లారావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు జల్లా దశరథ, సూరెడ్డి సరస్వతి, ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్ క్రాస్ మెంబర్స్ ఆమంచి విజయకుమార్, నేతి విప్లవకుమార్, హాస్టల్ సూపర్వైజర్ జయమ్మ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాములు, టెక్నీషియన్స్ నిర్మల, అనిత, ప్రదీప్‌రెడ్డి, పాల్గొన్నారు. పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్ లో 20వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి సలీమ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాదె నర్సింహ, పాక లింగయ్య, నోముల యాదయ్య మన్నే శంకర్ కొత్త అశోక్,కత్తుల సైదులు, బొజ్జ సైదులు కోట సైదులు యాదగిరి రెడ్డి, నాంపెల్లి సైదులు, పాక మల్లయ్య, పద్మయ విద్యార్థులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా కారాగారం నందు 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా జైలు సుపెరిండెట్ లకావత్ దేవ్లా ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండజిల్లా జైలు నాన్ అఫిషియల్ విజిటర్ మామిడి.పద్మాప్రసాద్, అల్లావుద్దీన్, జైలర్లు అనిల్, సబ్ జైలర్ నరేష్, మరియు వెంకట్ రెడ్డి జిల్లా జైలు అధికారులు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు. అనంతరం ఖైదీ లకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

12వ బెటాలియన్ అనేపర్తి కమాండెంట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ రామ కృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్ వెంకన్న, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మశ్రీ, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్జీవో భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో

కాంచనపల్లి కిరణ్ కుమార్, వెల్లంకి మాధవి ,నాగిళ్ల మురళి, మామిడాల రమేష్, శేఖర్ రెడ్డి, డీఐ రాజు, ఆకునూరు లక్ష్మయ్య, కోటేశ్వరచారి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మిర్యాలగూడ నియోజవర్గంలో



మిర్యాలగూడ

ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు కళాశాలలు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ చెన్నయ్య, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీంద్ర సాగర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి వెంకటేశ్వరావు, పోలీస్ స్టేషన్లో సిఐలు రాఘవేందర్, సురేష్, సత్యనారాయణ, అగ్రఫామ్ లో ఫర్టిలైజర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వింజం రాజేంద్రప్రసాద్ అధ్యక్షులు జవహర్ బాబు, ట్రాన్స్కో కార్యాలయంలో డిఈ వెంకటేశ్వర్లు, కోర్టులో న్యాయమూర్తులు, ఎన్జీవో ఉద్యోగుల సంఘం భవనంలో అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ మమత, స్వచ్ఛంద సంస్థలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తిప్పన విజయసింహారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, కాంగ్రెస్ టిడిపి



నకిరేకల్ ఎంపీడీఓ కార్యాలయంలో..

నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంఏ సలీం,అర్జున్, బంటు వెంకటేశ్వర్లు, కాసుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసేవారు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక శివాజీ నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జిట్టా స్వామి, మహిళా సంఘం నాయకురాలు సరోజ, కందుల అనిత, వివిధ ప్రజాసంఘాల నాయకులు సుంచు రవి, చేకూరి మహేష్ ,సిహెచ్ శంకర్, సైదులు ,దుర్గేష్ ,రమేష్, ఎల్లమ్మ ,యాదమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల పట్టణములోని ప్రభుత్వ కార్యాలయాల్లో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మెన్ జడల ఆది మల్లయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సీపీఐ(ఎం) నాయకులు జిట్టా నగేష్, శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని పలు విద్య, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మీ, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో....

ప్రజా ప్రతిదుల హక్కులను కాలరాయడం దుర్మార్గమని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పడిన కష్టం శ్రమ ఫలితమే నేడు ఈ స్వేచ్ఛ జీవితాలని పేర్కొన్నారు కావాలని కొంతమంది ప్రజాప్రతినిధులు మాలాంటి ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు ఎవరైనా తమ పరిధిలో ఉంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి :

74వ భారత గణతంత్ర వేడుకలు మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మురళీమోహన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ యాదగిరి గౌడ్ ,



నకిరేకల్

మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం డాక్టర్ శ్రీనివాస్ ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ యాదయ్య పంచాయత్ రాజ్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రావు పోలీస్ స్టేషన్లో ఎస్సై బొడిగె రామకృష్ణగౌడ్, వ్యవసాయ కార్యాలయంలో గిరిప్రసాద్, పశువైద్యశాలలో వైద్యాధికారి ఆంగోతు రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సారా సుల్తానా, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, గ్రంథాలయంలో పంచాయతీ కార్యదర్శి సుభానుద్దీన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు



చిట్యాలటౌన్

తడకమల్ల కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి



నార్కట్ పల్లి

గౌడ్, ఎంపీటీసీలు ముత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉంద్రా భాగ్యమ్మ, మేకల రాజిరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న మాజీ జెడ్పిటిసి సత్తయ్య , అధికారులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎదురుచూపులకు నిరాశ మిగిలింది

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈసారైనా తమకు ప్రశంస పత్రం అందుతుందని ఎదురుచూసిన ఉత్తమ జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి నిరాశ మిగిలింది. ప్రతి సంవత్సరం ఆగస్టు 15, జనవరి 26 న ప్రజలకు ఉత్తమ సేవలందించి విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందిస్తారు. ఈసారి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ప్రశంస పత్రాల ఊసే లేకపోవడం గమనార్హం. ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలను జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తారు. ఈసారి కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జిల్లా కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సెక్రటేరియట్‌లోని గవర్నమెంట్ ఆఫ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ నుండి ఆదేశాలు రావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకలకు కావలసిన స్థలం లేకపోవడంతో వివిధ శాఖల నుండి ఎంపిక చేయబడ్డ అర్హుల జాబితాను తెప్పించుకున్న కూడా ప్రశంస పత్రాలు ఇవ్వలేదని కలెక్టరేట్‌లోని పలువురు అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. ఎంతోకాలంగా ప్రశంస పత్రం కోసం ఎదురుచూసినవారు ప్రశంస పత్రలు ఇవ్వకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయకపోవడమే కాక, కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించలేదు.

కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం దుబ్బతండా సర్పంచ్ మాలోతు అంజమ్మ కుమారుడు హరిబాబునాయక్ ఇటీవల మృతిచెందగా నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని హరిబాబునాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హరిబాబు కుటుంబానికి మండల సర్పంచ్ల ఫోరమ్ ఆధ్వర్యంలో రూ.2లక్షలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, నాయకుల విష్ణు, పాశం నర్సింహారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు భోగవల్లి వెంకటరమణచౌదరి, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

గర్భిణులు పాలు,గుడ్లు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అలాగే బాలింతలు గుడ్లు, పాలు తీసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక 45వ వార్డు లోని అంగన్వాడీ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.తల్లిదండ్రులు తమ చిన్న పిల్లలను అంగన్వాడీ సెంటర్ కు పంపాలని వారికి గుడ్లు,పాల పిండి,పప్పు దినుసులతో కూడిన ఆహారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ,నూకల వెంకట్ రెడ్డి,లక్మా రెడ్డి,గుండా లక్మయ్య ఆర్ఎంపి.శ్యామ్,బ్లూ సీ హెూటల్ జానీ, రాచకొండ యాదగిరి,డోగుపర్తి ప్రవీణ్, తెరేటపల్లి సతీష్,మొరిశెట్టి నాగరాజు, కిరణ్,జూలకంటి నాగరాజు,అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి, ఆయా పద్మ ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గొడుగులు పంపిణీ

తిరుమలగిరి: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్లబ్ ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ సుధాకర్ రెడ్డి ఎంజెఎఫ్ జిఈటి కోఆర్డినేటర్ 320 ఎఫ్ ,లయన్ రఘునందన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడారు. లయన్ సుధాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా తిరుమలగిరి చౌరస్తాలో చిరు వ్యాపారులకు, చెప్పులు కుట్టే వారికి, పండ్లు కొబ్బరి బోండాలు అమ్ముకునే వారికి గొడుగులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ నాగన్న, పద్మా రెడ్డి, బి. శ్రీను, కే. లక్ష్మయ్య టి. లక్ష్మణ్, కృష్ణమాచారి, స్టార్ లయన్ కాకి వెంకట్ రెడ్డి, సుందర్, కే.సూర్యం, జి.భాస్కర్, గణేష్, పూర్ణచందర్, గిరి గౌడ్, జి.సంతోష్ కుమార్, ఎల్.రవీందర్, పల్లిల రంజిత్, రాము, నరేష్, నాగరాజు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి



- సంక్షేమ పథకాలు ప్రతి గడపకి అందాలి
- కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పై మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందేలా ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు.రైతుబంధు పథకం ద్వారా జిల్లాలో రైతులు వానాకాలం మరియు యాసంగి పంటలకు అవసరమగు విత్తనాలు, ఎరువులు సకాలంలో కొనుగోలు చేసేందుకు వానాకాలం 2022-23 కు గాను ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున నేరుగా రైతుకు పెట్టుబడి సహాయం అందించేందుకు 2 లక్షల 67 వేల 573 మంది రైతులకు గాను 310 కోట్లు ,యాసంగి లో 2 లక్షల 37 వేల 573 మంది రైతులకు గాను 216 కోట్ల రూపాయలు చెల్లించుట జరిగినదని అలాగే రైతు భీమా పథకం ద్వారా 18 నుండి 59 సంవత్సరముల వయస్సు లోపు కలిగిన రైతులకు ఏ కారణం చేతనైన సదరు రైతు మరణించినట్లయితే 5 లక్షల రూపాయల భీమా సొమ్ము నామినీలకు ఎల్ఐసి వారి ద్వారా చెల్లించనున్నట్లు ఇప్పటి వరకు 3 వేల 175 మంది చనిపోయిన రైతుల నామినీలకు 158 కోట్ల 75 లక్షలు చెల్లించినట్లు తెలిపారు.జిల్లాలో 2022-23 వానాకాలం నందు 158 ఇందిరా క్రాంతి మహిళా సంఘాల మరియు 98 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మొత్తం 256 కొనుగోలు కేంద్రాల ద్వారా 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 45 వేల 810 మంది రైతుల వద్ద 532 కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి రైతులకు వారి బ్యాంకు ఖాతా లోకి జమ చేయడం జరిగిందని, అనంతరం స్వాతంత్ర సమరయోధులు, సీనియర్ పాత్రికేయులు సి.హెచ్ సత్యం లకు సన్మానం అలాగే ఇమాంపేట మోడల్ స్కూల్ పిల్లల చే బజారే నంద పాట, బాలభవన్ పిల్లలచే జయహో తెలంగాణ, ఇమాంపేట గురుకులం పిల్లలచే మేరా భారత్ మహాన్ అనే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందచేసి బి.ఆర్. అంబెద్కర్ పుస్తక పఠనం పై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు స్వాతంత్ర సమరయోధులు విద్యార్థిని విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట : భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా

గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈఈజీకేడీ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ,జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ నిమ్మల.శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,కో -అప్షన్ మెంబర్లు,మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో జరిగిన కార్యక్రమంలో వారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్, సింగిరికొండ ప్రదీప్ కుమార్, సయ్యద్ షఫి, ఎలగందుల సుదర్శన్, దూలం నగేష్, బొమ్మగాని సైదులు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, అనంతుల రాజేశ్వర్, పావని యాదగిరి, మల్లు వెంకట్రామ రెడ్డి, కొండపల్లి లక్ష్మా రెడ్డి, నూకల వెంకటరెడ్డి, గుండా లక్ష్మయ్య తెరటపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరి రెడ్డి. పోలీస్ స్టేషన్లో ఎస్సై అంజిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో పి ఎస్ ఎస్ సి చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి ప్రాథమిక వైద్యశాలలో మనిరత్నం పశు వైద్యాధికార్యాయంలో డాక్టర్ అర్జున్ ఏపిఎం మల్లేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుండ గాని సోమేశ్ గౌడ్ రైతు కో ఆర్డినేటర్ పి. ఎర్ర నర్సయ్య ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ రామలింగయ్య , ఎంపీఓ సందీప్ కుమార్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఏపీ ఓ ఉపేందర్ సీనియర్ అసిస్టెంట్ నర్సింహా రాజు ఈసీ నగేష్ ఎంపీడీవో కార్యాలయంలో పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వైస్ చైర్మెన్ యారాల ఇంద్రసేన రెడ్డి, సిఈఓ మేడెబోయిన రామస్వామి, డైరెక్టర్ లు దేవరకొండ బాలయ్య, శిగ నసీర్ కుమార్, పెద్ది శ్రీనివాస్, కుంభం రణధీర్, రామావత్ సుందర్, కోట సోమలింగం, పాల్వాయి పర్శరాములు,బెల్లి యాదగిరి, బ్యాంకు సిబ్బంది శ్రీకాంత్, మహేందర్, సైదులు శ్రీను తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేటరూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు రాయనిగూడెం గ్రామ పరిధిలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఫార్మసీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు కే రామదాసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సాదిన్ శ్రీనివాస్ రావు,ప్రిన్సిపల్ ఆడెపు రమేష్,వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్,నరేష్,వినయ్ కుమార్,శాంతి, టిఎస్.రావు, నవీన్,సమతా,తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 74వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బిక్షం, సీఈఓ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎం పి ఓ, ఏపీవో, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం మున్సిపాలిటీ పరిధిలో గురువారం వివిధ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ పోతరాజు రజనీ రాజశేఖర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఉమేష్ చారి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ , ఎంపీపీ స్నేహలత సురేందర్ రావు,జెడ్పిటిసి అంజలి రవీందర్ ,సంకేపల్లి నరోత్తం రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు,మండల ప్రజాప్రతినిధులు,
నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ. శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మువెన్నెల జెండా ఎగరవేసి వందనం సమర్పించినారు. అనంతరం డా. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వేంల : 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మి ,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రంగారావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సిఈఓ శ్యాంసుందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు .అదేవిధంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, పాఠశాలలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. చిఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్చైర్మెన్ మారినేని సుధీర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఎంపీవో గోపి, ఎంపీఓ నాగయ్య, ఏ ఓ ఆశా కుమారి, లింగా నాయక్, ఏపిఎం రాంబాబు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, కో ఆప్షన్ సభ్యులు దస్తగిరి, వివిధ శాఖలఅధికారులు,ఉపాధ్యాయులు, పీఏసిఎస్ డైరెక్టర్లు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



నేరేడుచర్ల : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ తోపాటు మండలంలోని గ్రామగ్రామాన గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేశారు.మహనీయుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వాసి మల్ల సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో పి. శంకరయ్య, మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కమిషనర్ నీలికొండ. వెంకటేశ్వర్లు, ,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నవీన్ కుమార్, ట్రాన్స్కో కార్యాలయం వద్ద ఏఈ పందిరి శ్రీనివాస్, గ్రంథాలయంలో చైర్మెన్ గుర్రం మార్కండేయ,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్, బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో చల్లా శ్రీలత రెడ్డి, బీజేపీ పట్టణ కార్యాలయంలో పట్టణ,మండల అధ్యక్షులు సంకలమద్ది సత్య నారాయణ రెడ్డి,పార్ధన బోయిన విజయ్ కుమార్,పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఆయా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్చందమల్ల జయ బాబు,ఎంపీపి జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నరసయ్య,వైస్ ఎంపీపీ లక్ష్మి నారాయణ,కౌన్సిలర్స్ కోదమగుండ్ల సరిత, పేర్ల షేక్ భాష,నాగయ్య,ప్రకాష్,అలక సరిత,లలిత,నాగవేణి,అఖిల పక్ష నాయకులు, నాగండ్ల శ్రీధర్ బాబు, వల్లంసెట్ల రమేష్ బాబు,కొణతం సత్య నారాయణ రెడ్డి,ఆకారపు వెంకటేశ్వర్లు,కొదమగుండ్ల నగేష్, సంకలమద్ది సత్య నారాయణ రెడ్డి, ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఇంజమూరి రాములు,చిత్తలూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ంండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు, కోర్టు ఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జి సురేష్ కుమార్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై డానియల్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, పార్టీ కార్యాలయంలో ఆయా పార్టీల అధ్యక్షులు పాఠశాలల్లో ప్రిన్సిపాల్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల అధికారులు ఉద్యోగులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోతే : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పా నీ శ్రీకాంత్ రెడ్డి తాసిల్దారు యాదగిరి ఇన్చార్జి ఎంపిటిఓ వెంకటాచారి ఈవో పీఆర్డి హరి సింగ్ నాయక్ డీటీ సూరయ్య ఆ రైలు మన్సురాలి అజయ్ కుమార్ ఏపిఎం వెంకయ్య ఏపీవో వెంకన్న ఈసీ శ్రీనివాస్ ఎంపీటీసీ విద్య వత్తి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రము లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గురువారం 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నర్సింగ్ వెంకన్న,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అమీన్ సింగ్,ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ సరోజ ,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ఏ రజాక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు వ్యవసాయ శాఖ కార్యాలయం లో మండల వ్యవసాయ శాఖ అధికారి వికాస్ పాటిల్ తదితరులు జాతీయ జెండా ను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణ ల తో చూపరులను అమితంగా ఆకర్షించారు.

తుంగతుర్తి. : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి సురేష్,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాంప్రసాద్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భీంసింగ్ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మమత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ జగ్గు నాయక్, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో డీఈఈ ప్రభాకర్, విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి లింగయ్య, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ సత్యనారాయణ, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓఓ శ్రీజ, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిఐ బాలాజీ నాయక్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి. ప్రభుత్వ బాలుర .బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యాకయ్య. సంధ్యారాణి. డీజీఆర్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామ్మూర్తి. రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గుడిపాటి సైదులు, పోలీసు స్టేషన్ లో ఎస్సై డానియల్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బండారు వినయ్, మహిళా సంఘం కార్యాలయంలో ఏపీఎం నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్స్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగరవేశారు.



హుజూర్నగర్ : పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయంలో పార్టీ కార్యాలయాల్లోనూ ఘనంగా 74వ గణతంత్ర వేడుకలను నిర్వహించుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే శానాపొడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి ఎంతో మేలు చేసిందని ఈరోజు వేడుక నిర్వహించుకోవడం అభినందన నియమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం ఎంతో సంతోషించే దగ్గ విషయం అన్నారు. అదే ఆయన అంబేద్కర్కు అర్పించిన నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జాతీయ జెండా ఎగరవేసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో వెంక రెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దామోదర్ పోలీస్ స్టేషన్లో శ్రీరామలింగారెడ్డి ఎస్సై వెంకట్ రెడ్డిలో జాతీయ జెండా ఎగరవేశారు అదే విధంగా ఎంపీడీవో కార్యాలయంలో గూడెం శ్రీనివాస్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు స్థానిక వర్తక సంఘం భవనంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయంలో పాఠశాలలో కళాశాలలోనూ ఆయా సంస్థలు అధిపతులు జాతీయ జెండా ఎగరేసి ఘనంగా గణతంత్ర ఉత్సవాలు నిర్వహించుకున్నారు.

కోదాడరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యమయ్యాయని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు ,మున్సిపల్ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, రమ నిరంజన్ రెడ్డి, కర్రీ సుబ్బారావు, చింతలపాటి శ్రీనివాసరావు, పిడతల శ్రీను, బాగ్దాద్, పాలూరి సత్యనారాయణ, బాల్ రెడ్డి, కాంపాటి శ్రీను, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, మాతంగి బసవయ్య, సైదిబాబు, కుడుముల లక్ష్మీనారాయణ, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ,పార్టీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ శర్మ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కిషోర్ కుమార్, మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మహిళా మండలి కార్యాలయంలో దూల సులోచనలు జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రజలకు 74వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు వారు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, విద్యార్థులు, కార్మికులు కర్షకులు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.15.50 లక్షల రూపాయలు వ్యయంతో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న డైనింగ్ హాల్ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గురియైపోయాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం మండలంలోని ఖుతుబ్ షాపురం (అగ్రహారం) గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఖుతుబ్షావలి దర్గా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే గ్రామాల్లో గతవారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సలిగంటి బిక్షమయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియం వెంకటరెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రమీలవెంకటరమణారెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ కడియం నర్సు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, ఎంపీడీఓ వనిజ, తహసిల్దార్ కార్తీక్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గుండెకూ రాహుల్ గాంధీ సందేశం


- బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలపై ఛార్జి షీట్ విడుదల
- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి గుండెకు రాహుల్ గాంధీ సందేశాన్ని చేరవేసేందుకే హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర చేపట్టనున్నట్లు డీసీసీ చెవిటి వెంకన్న యాదవ్ తెలిపారు.గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి, కరపత్రాలు,పోస్టర్, విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. భద్రతా కారణాలు చూపి జనవరి 26 న రాహుల్ గాంధీ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని జనవరి 30 తేదీన శ్రీనగర్ లో జాతీయ జెండా ఎగరేసి తీరాలని రాహుల్ గాంధీ నిర్ణయించుకున్నారని ఆయన స్పష్టం చేశారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 3500 కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేసిన రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యంపై ప్రజల్లో తిరిగి విశ్వాసం కల్పించారని అన్నారు. భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా రాహుల్ గాంధీ సందేశాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కన్వీనర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేసారు.జనవరి 26న లాంఛనంగా ప్రారంభించి ఫిబ్రవరి 6 నుంచి రెండు నెలల పాటు నిర్విరామంగా యాత్ర జరగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళతామని, ప్రతి వ్యక్తినీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తామని చెప్పారు. ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ పై ఛార్జి షీటు విడుదల చేస్తామని తెలిపారు.ఫిబ్రవరి 6 నుంచి 60 రోజులపాటు ఏకధాటిగా నిర్వహించే హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమానికి సోనియాగాంధీ లేదా ప్రియాంకా గాంధీ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని రాష్ట్ర నాయకత్వం కసరత్తు చేస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్,పీసీసీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ బెంజరపు రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, జిల్లా ఐ.ఎన్. టి.యు.సి వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుంటి సైదులు ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాసా రంగయ్య జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నాగుల వాసు, రుద్రంగి రవి, వెన్న మధుకర్ రెడ్డి, వల్దాస్ శ్రీను(రెబల్), పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, రెడ్ హౌస్ ఇంచార్జీ గొట్టిముక్కుల నరేందర్ నాయుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న,అబుబాకర్ సిద్దిక్, పసుల అశోక్ యాదవ్, పేర్ల గిరి యాదవ్, శివ నాయక్,సాత్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యువతను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి




- ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి యువతను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నారని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎండ్లపల్లి గ్రామంలో గల పాఠశాలలో పాల్గొని క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో విద్యావ్యవస్థ ఎంతో బలోపేత మైందని వివరించారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని పాఠశాలల అభివృద్ధి కోసం మంత్రి జగదీష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఎస్ఎంసి చైర్మన్ సత్యమూర్తి, వార్డు నెంబర్ ఉయ్యాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మనువాద పాలకుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం




- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశంలో అధికారంలో ఉన్న మనువాద పాలకుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుందరయ్య నగర్ లో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశంలో దళితులు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంగా, అంటరాని వారిగా అనేక వివక్షలను ఎదుర్కొంటూ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ముందు అందరూ సమానమే అనే భావనను నేటి మనువాద పాలకులు వ్యక్త పరచడం లేదన్నారు. కులాలు మతాల పేరుతో విభజించి ప్రజల మధ్య అల్లర్లు సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో భారత రాజ్యాంగం రూపొందించబడి దేశ ప్రజలకు ఆ రాజ్యాంగంలో కల్పించిన హక్కులు అమలు కావడం లేదన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం కేవీపీఎస్ అనేక పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అలాంటి పోరాటాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా బత్తుల వెంకన్న, మొకర్ల వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, దావీదు,కాంపాటి కిష్టయ్య, నవిలే వీరయ్య, రామతార, వాలి,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-తిరుమలగిరి

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ గేటు ఎదురుగా ఏర్పాటు చేసినటు వంటి రాధాకృష్ణ సూపర్ మార్కెట్ వార్షికోత్సవ సందర్భంగా లక్కీ డ్రా తీసి విజేతలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సూపర్ మార్కెట్ యాజమాని గంజి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాధాకృష్ణ సూపర్ మార్కెట్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బంపర్ లక్కీ డ్రా స్కీము ఏర్పాటు చేశామన్నారు. దీనిలో భాగంగా ప్రతి 1000 రూపాయల కిరాణా సరుకులు కొనుగోలు చేసిన వారికి ఒక కూపన్ ఇవ్వడం జరిగిందన్నారు. డ్రాలో గెలుచుకున్న వారు మొదటి బహుమతిగా జానకిపురం గ్రామానికి చెందిన ననుబోతు మల్లేష్ వాటర్ ప్యూరిఫైయర్ ను, ద్వితీయ బహుమతిగా తిరుమలగిరి కి చెందిన గుండా భాస్కర్ గ్రీజర్ ను, తృతీయ బహుమతిగా తాటిపాముల గ్రామానికి చెందిన కమెల్ల లత ఇండక్షన్ స్టవ్ను , అదేవిదంగా పదిమందికి కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పాలపు చంద్రశేఖర్, కళ్లెట్లపల్లి శోభన్ ,నాని తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ



నవతెలంగాణ- ఆలేరుటౌన్

పురపాలక సంఘంలోని సాయి గూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం మాతృభూమి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.భాషిత్, ఉపాధ్యాయులు చారి, మాతృభూమి సేవా సమితి గౌరవ సభ్యులు, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

59వ రోజుకు భూనిర్వాసితుల నిరాహార దీక్షలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపు గ్రామమైన బిఎన్ తిమ్మాపురంగ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారరి 59వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్ పాల్గొని మాట్లాడారు. ముంపు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రావుల నందు, జిన్న రత్నయ్య, నరసింహ , బాలరాజు, నరసింహ, కిష్టయ్య పాండు, మెడబోయిన హరినాధ పిన్నెం దశరథ, బోనాల రాములు, గంగల ఐలయ్య, ఉడుత శ్రీశైలం, బిచ్చల ఇస్తారి ,కురుమేండ్ల రుద్రమదేవి, గంగమ్మ మంగమ్మ పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన

కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భారత దేశ 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని తన ప్రసంగంలో వివరించారు. తదుపరి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రెవిన్యూ ఆడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు నారాయణరెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మలతో కలిసి



భువనగిరి

స్వాతంత్ర్య సమరయోధులు బత్తిని యాదగిరి ని సన్మానించారు. అనంతరం విశేష సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా బ్యాంకు రుణాల కింద జిల్లా మహిళా సమాఖ్యకు 274 కోట్ల 50 లక్షల విలువ గల చెక్కును అందజేశారు. మెప్మా వీధి విక్రయదారులకు 6 కోట్ల 19 లక్షల 40 వేల రూపాయల రుణాల చెక్కును అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు సందర్శించారు. షెడ్యూల్డు కులాల సంక్షేమ శాఖ ద్వారా కులాంతర వివాహ ప్రోత్సాహకం కింద ఇద్దరు లబ్దిదారులకు 2 లక్షలా 50 వేల చొప్పున చెక్కును అందజేశారు. దళిత బంధు పథకం కింద షెడ్యూల్డు కులాలకు ఉపాధి పెట్టుబడులకు గాను పది మందికి రూ. కోటి విలువ గల డ్రోన్ లు, సౌండ్ సిస్టమ్, టెంట్ హౌజ్, సెంట్రింగ్, కుట్టు మిషన్స్, జీరాక్సు మిషన్, సిమెంట్ ఇటుకల తయారీ పరికరాలు, పేపర్ ప్లేట్ మెషిన్, గూడ్స్ వెహికిల్ అందజేశారు. ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ, వ్యవసాయశాఖ, మహిళా సంఘాల ఉత్పత్తులు, స్వయం సహాయక సంఘాలు, విద్యాశాఖ ఆర్ట్ క్రాఫ్ట్స్, శ్రీప్రియ జీవనోపాదుల సంఘం, మత్స్య శాఖ, కంటి వెలుగు, వెనుకబడిన తరగతుల, సఖి కేంద్రం, కొయ్యలగూడెం హ్యాండ్లూమ్స్ వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించారు. అంతకు ముందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బాలికల దేశభక్తి ప్రబోధ నృత్య గీతం అందరిని అలరించింది. జిల్లాలో నూతనంగా ఏర్పాటు అయిన విపత్తుల స్పందన బృందం తమ ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు కె అమరేందర్, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు అమరేందర్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ భికూనాయక్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం ఉపేందర్‌రెడ్డి, ఏసీపీ వెంకటరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, అనధికారులు, సమాజ సేవకులు,పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సబ్బురు బీరు మల్లయ్య హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనంతారం ఎంపీటీసీ సామల వెంకటేశం, ముత్తిరెడ్డిగూడెం ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, తుక్కాపురం ఎంపిటిసి రాసాల మల్లేష్, మాజీ పి ఏ సీ ఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, ఎంపీఓ అనురాధ దేవి, ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

భువనగిరి : వైఎల్‌ఎన్ఎస్ బ్యాంకులో

వైఎల్‌ఎన్ఎస్ బ్యాంకు ఆవరణలో బ్యాంకు చైర్మెన్ మందాడి వెంకటరెడ్డి జాతీయ పతాకం ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మెన్ కొలుపుల వివేకానంద, డైరక్టర్లు చల్ల గరుగుల రఘుబాబు, సోమరాజిరెడ్డి, మంచాల ప్రభాకర్, నువ్వుల సుదాకర్, మాజీ డైరెక్టర్ రంగా కృష్ణయ్య, సిఇఓ వనమాల వనిత పాల్గొన్నారు. పెయింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకని వైఎల్‌ఎన్ఎస్ బ్యాంకు వైస్ చైర్మెన్ కొలుపుల వివేకానంద అవిష్కరించారు. వందనా సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ అద్యక్షులు డి.వేంకటేశ్, పెయింటింగ్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు దేవేదర్ పాల్గొన్నారు .

జిల్లా కేంద్రం లోని ప్రిన్స్ చౌరస్తా బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహం వద్ద భువనగిరి ముస్లిం జేఏసీ తరుపున 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం జేఏసీ నాయకులు మాట్లాడుతూ 1950 జనవరి 26 రోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప మహానుభావుడని కొనియాడారు. 26 వ జనవరిరోజును దేశ వ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా ఒక పండుగ లా జరుపుకుంటారని అన్నారు. భారత రాజ్యాంగం లో దేశ ప్రజలకు ఇచ్చిన హక్కులు ఉచిత విద్య, వైద్యం, మత స్వేచ్ఛ హక్కు, ఓటు హక్కు ఇలాంటివి చాలా గొప్పవని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు షరీఫ్, ఇబ్రహీం, అఫ్జల్, జావీద్ ఖాద్రి, ఆబిద్ అలీ, హఫీజ్, జహంగీర్,ఫాజిల్,అత్తర్, ముజీబ్,సలాఉద్దీన్,బర్రె



బీబీనగర్

జహంగీర్, శివ లింగం,ఇమ్రాన్, ఇస్తియాక్, ఇంతియాజ్, అంజద్, జలీల్, నేహాల్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని భువనగిరి అతి పురాతనమైన డెకరేషన్ క్లబ్‌లో గౌరవాధ్యక్షులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ జెండాను ఆవిష్కరించారు. చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ పోతం శెట్టి చంద్రపాల్, కృష్ణమూర్తి, సాదు విజయకుమార్, గద్దె నరసింహ,



సంస్థాన్‌నారాయణపురం

స్వాగతం కృష్ణ, ఎండి జావేద్, బొబ్బిలి ఉమాశంకర్, మాయ ప్రభాకర్ పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండా ను ఎండీ ఇంతియాజ్‌అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ పి ఆర్ ఓ ఇశ్రత్ జహాన్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ హ్యూమన్ రైట్స్ సభ్యులు హుస్సేన్ అలీ మహేష్ జుబేర్ ఎండీ సమీర్ ఎలియాస్ నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అమరవీరులకు జై అంటూ ప్రదర్శన నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస రాజ్, ఎస్సై యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు జక్కిడి జంగారెడ్డి, దొడయాదిరెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో



బొమ్మలరామారం

డాక్టర్ సురేష్, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ భవనాల వద్ద సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు అధ్యక్ష కార్యదర్శులు,జాతీయ నాయకుల విగ్రహాల వద్ద ఆ సంఘం నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు జెండాల ఆవిష్కరించారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గణేష్ నాయక్ ఎంపీడీవో



వలిగొండ

కార్యాలయం వద్ద ఎంపీపీ నూతి రమేష్ వ్యవసాయ మార్కెట్ వద్ద చైర్మన్ కూనపురి కవిత పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ప్రభాకర్ ట్రాన్స్కో కార్యాలయం వద్ద ఏ ఈ మచ్చేందర్ వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద అధికారులు గ్రామ పంచాయతీలలో సర్పంచులు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ వివిధ కుల సంఘాలు జెండా ఆవిష్కరణ గావించారు ఈ



భూదాన్‌పోచంపల్లి

కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరిపంగి స్వామి కూర శ్రీనివాస్ జ్ఞానబోయిన యాదగిరి గణేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

భూదాన్‌పోచంపల్లి : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలు, రామనంద తీర్థ యూనివర్సిటీ ప్రభుత్వాసుపత్రిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, మున్సిపల్ కార్యాలయంలో, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో, అంగన్వాడి కార్యాలయంలో జాతీయ



భువనగిరిరూరల్

జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు నేషనల్ లీడర్స్ మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు భరతమాత వేషధారణతో పాటు సంస్కృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతి దేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు స్లేట్ అందించి ఓంకారం తోఅక్షరాభ్యాసం చేయించారు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఎడ్ల తిరుమలరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే లలిత సంధ్య శారద సంతోష రవళి అంకిత శిరీష ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని యావపూర్ గ్రామంలో యువ డిఫెన్స్ అకాడమీ కాలేజ్ ఆవరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏ డి జి అండ్ ప్రిన్సిపల్ సెక్రెటరీగా మేఘాలయలో బాధ్యతలు నిర్వహించిన ఐపీఎస్ జి హెచ్ రాజు విచ్చేసి జాతీయ పథకాన్ని ఎగురవేశారు.అనంతరం విద్యార్థులచే ప్రదర్శించబడిన పరేడ్ కార్యక్రమంలో కమాండర్ అండ్ టీమ్ వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువ కళాశాల సీఎండీ పివి రావు, డైరెక్టర్ ఎం భాస్కర్, ప్రిన్సిపల్ శాంతి, అధ్యాపకులు ,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :మండల కేంద్రంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కోర్టు హాలులో జడ్జి , తహసీల్దార్ కార్యాలయంలో రామకృష్ణ, పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో పురపాలక సంఘం చైర్మెన్‌వస్పరి శంకరయ్య, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, పిఎసిఎస్ కార్యాలయం, గ్రంథాలయం, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్,సివిల్ సప్లై గోదాం, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో , మున్నూరు కాపు సంఘం, కురుమ సంఘం, రజక సంఘం,పద్మశాలి సంఘం, తోపాటు పట్టణంలోని వివిధ వార్డులలో వివిధ పార్టీల వార్డు అధ్యక్షులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు

బీబీనగర్ : మండల వ్యాప్తంగా 64వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు, సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీవాణి, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ అశోక్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సైదులు, జాతీయ జెండాను ఆవిష్కరించినారు, అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సభ రిజిస్టర్ సతీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ యాదగిరి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, తో పాటు వివిధ పార్టీల మండల కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జెడ్పీటీసీ గోళి ప్రణీత పింగల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నారగోని మహేష్ గౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంధమల్ల చరణ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్ గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,వార్డు సభ్యులు జంగా కమల, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజేందర్ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు పెద్దలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను తొలగించేందుకు మతోన్మాద శక్తుల కుట్ర

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

ఎండి. జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలోని మతోన్మాద బీజేపీ శక్తులు రాజ్యాంగ హక్కులను తొలగించాలని చూస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ పార్టీజిల్లా కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన రాయబడిన రాజ్యాంగం ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దానిలో ఉన్నటువంటి కొన్ని అంశాలను తొలగించాలని కుట్ర చేస్తుందన్నారు. లౌకికవాదం, భావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేయాలని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. దీనిని ఐక్య పోరాటాలతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోడ భాగ్య, ప్రజాసంఘాల నాయకులు ఎండి సలీం, వడ్డెబోయిన స్వప్న, ఈర్లపల్లి నర్సమ్మ గడ్డం వాణి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : రాజ్యాంగ పరిరక్షణ కోసం నేటి యువత, ప్రతి పౌరుడు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. గురువారం పట్టణకేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఐటీయూ అనుబంధ హమాలీ కార్మిక సంఘం కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురిగాడి రమేష్, ఆ పార్టీ నాయకులు ఘనగాని మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ ,మొరిగాడి అజయ్, కటకం సుదర్శన్ , బజార్ హమాలీ నాయకులు అంగిరేకుల సత్యనారాయణ, గోపాల జగన్, బండ సిద్ధులు, చిమ్మి సుధాకర్, పుప్పాల నవీన్, సుంకరి బాలరాజు, రేగు బీరయ్య ,మంగ శ్రీను ,పోతు నరసింహ, గవ్వల మల్లేశం, చిమ్మి ప్రభాకర్, గొడుగు దాసు, కటకం సుదర్శన్, ఎర్ర రాజు ,వడ్డేమాన్ విప్లవ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్



చౌటుప్పల్



చౌటుప్పల్



ఆలేరుటౌన్

పరిధిలో గురువారం 74వ గణతంత్ర దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ డీఈ విశ్వేశ్వర్‌రావు, సీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యాలయాల వద్ద కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహ జాతీయ పతాకాలు ఎగురవేశారు. రాజీవ్ గాంధీ స్మారక భవనం ముందు డాక్టర్ రావుల మాధవరెడ్డి, వ్యవసాయ కార్యాలయం ముందు ఏఓ ముత్యాల నాగరాజు, బాలికల గురుకుల పాఠశాల ముందు ప్రిన్సిపాల్ సరోజనమ్మ, పశు వైద్య కేంద్రం ముందు డాక్టర్ శ్రావణ్‌కుమార్ జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ ప్రయివేట్ విద్యాసంస్థల ముందు ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు జాతీయ పతాకాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



నియోజకవర్గ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకుప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంను గురువారం ఆమె అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం స్వయం ఉపాధి ఉత్పత్తులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నార్మల్ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ బిసా కృష్ణంరాజు, తుంగ భాలు, మోతాల రమణారెడ్డి, రేగల లింగం, కటకం బాలరాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఆవిర్భావం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశంలోని అన్ని రాష్ట్రాల రైతులు, సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ముందు ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం అభివృద్ధి పనుల్లో భాగంగా పైలాన్ పార్కు, లింగోజిగూడెంలోని గోశాయి మఠంలోని మెట్ల బావిని సందర్శించి పరిశీలించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల ముఖాల్లో ఆనందం విరాజిల్లుతుందన్నారు. అందుకు నిదర్శనం మునుగోడు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే సాక్ష్యాలన్నారు. ఇప్పటికే 70 కోట్ల పనులకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్తుశాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, నాయకులు పాశం సంజయ్‌బాబు, ఉడుగు మల్లేశంగౌడ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, వల్లందాస్ సతీశ్, బత్తుల సామిగౌడ్, పస్తం గంగరాములు, బొడిగె ఆనంద్‌గౌడ్, కట్టూరి కిరణ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that Sri Doddi Anjaiah S/o Venkaiah R/o H.No. 4-112. Vellatur village of Mellachervu Mandal, Suryapet District is proposing to mortgage his owned schedule mentioned property in favour of Shriram Finance Ltd., Kodad Branch, towards collateral security for obtaining loan. If any body has got any objection or claim/ charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

House bearing Gram Panchayat Door No. 4-112 (Assessment No. 412) constructed on open house plot Block No. 4, measuring 200 Sq. yards=167.2 Sq. Mtrs, plinth area 200 Sq. feet roofed with RCC situated at Vellatur village of Mellachervu Mandal, Suryapet District and bounded as follows.

North:- House of Mallikanti Srinu.
South:- House of Shesham Krishna.
East :- Open place of Kateboina Kavi Raj.
We :- Gram Panchayat Road.

MEREDDY NARSIMHA REDDY,
ADVOCATE,
R/o 11.No. 4-10-750/1
Siddartha colony. DVK Road.
Nalgonda.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that Sri Shaik Akthar Miya S/o Janimya R/o H.No. 3-38, Komarabanda village of Kodad Mandal, Suryapet District is proposing to mortgage his owned schedule mentioned property in favour of Shriram Finance Ltd., Kodad Branch, towards collateral security tier obtaining loan. It' anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

House bearing Gram Panchayat Door No. 3-38 constructed on open house plot. Block No. 3, measuring 100 Sq. yards=83.613 Sq. Mtrs situated at Komarabanda village of Kodad Mandal, Suryapet District and bounded as follows.

North:- House of Shaik Janimiya.
South:- House of Kotha Ramaiah.
East :- Open place of Shaik Nabi Saheb.
West :- Gram Panchayat Road.

MEREDDY NARSIMHA REDDY,
ADVOCATE,
R/o 11.No. 4-10-750/1
Siddartha colony. DVK Road.
Nalgonda.
Mobile No. 9440335130.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that Sri Bandi Madhu Sib Bakkaiah Rio Velidanda village of Garidepally Mandal, Suryapet District is proposing to mortgage her owned schedule mentioned property in favour of Shriram Finance Ltd., Kodad Branch. towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim'cha-ge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim. otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open House plot, within Sy.No. 61/ B2/2. measuring 214.17 Sq. yards=179.06 Sq. Mtn situated at Velidanda village of Garidepally Mandal, Suryapet District arsd bounded as follows.

North:- Land of Kamalla Prasad.
South:- Open plot of Chenagani Thirupathaiah.
East :- Open plot of Chamakuri Veeraiah.
West :- Bazar.

MEREDDY NARSIMHA REDDY,
ADVOCATE,
R/o 11.No. 4-10-750/1
Siddartha colony. DVK Road.
Nalgonda.
Mobile No. 9440335130.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that Smt. Syed Gousiya Begum W/o Khasim /o Huzumagar Town, Suryapet District is proposing to mortgage her owned schedule entioned property in favour of Shriram Finance Ltd., Kodad Branch, towards collateral curity for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule operty may approach the below mentioned office within one week with authenticated cuments in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open House plot No. 14 (Part). within Sy.Nos. 156/1, 156/2 and 156/ 3, Block No. 18, .asurin2 150 Sq. yards=126 Sq. Mtrs situated at Huzumagar town, Suryapet District and .ended as follows.

North:- 40 feet wide Municipality Road.
South:- Part of plot No. 14 of Syed Naseema.
East :- 40 feet w ide Municipality Road.
West :- NSP Canal.

MEREDDY NARSIMHA REDDY,
ADVOCATE,
R/o 11.No. 4-10-750/1
Siddartha colony. DVK Road.
Nalgonda.
Mobile No. 9440335130.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that Sint. Kamatam Kanaka Mahalaxmi w/o Shankar R/o NeroducherLt town. Suryapet District is proposing to mortgage her owned schedule mentioned property in fay our of Shriram Finance Ltd_ Kodad Branch. towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim. otherwise my client would proceed to sanction the berm.

SCHEDULE OF THE PROPERTY

Open House plot No.101. within Sy _Nos. 289 & 1%. measuring 192 Sq. yards 161_28 Sq. Mus situated at Nereducheria Town, Sut"pet District and bounded as follows

North:- Land of Yerramshetti .Anasury amma_
South:- Open plot No. SO.
East -- Open plot No. 100.
West :- 24 fed wide Bazar.

MEREDDY NARSIMHA REDDY,
ADVOCATE,
R/o 11.No. 4-10-750/1
Siddartha colony. DVK Road.
Nalgonda.
Mobile No. 9440335130.

పనకబండ డైమండ్ హెచరీస్ లో అరాచకం

- మహిళా ఉద్యోగుల పట్ల సెక్యూరిటీ సిబ్బంది అసభ్యకర ప్రవర్తన
- చెకింగ్ పేరుతో మహిళలను తడుముతున్న వైనం
- టాయిలెట్ కి వెళ్తే ఫోటోలు తీస్తున్నారని మహిళా ఉద్యోగుల ఆరోపణ
- చర్యలు తీసుకోవాలని రాత్రి పిల్లలతో కంపెనీ గేటు ఎదుట బైఠాయింపు
- పట్టించుకోని కంపెనీ ఎండీ
- సమాధానం చెప్పకుండా విలేకరుల పట్ల దురుసు ప్రవర్తన



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో ఉన్న డైమండ్ హేచరీస్ (కోడి పిల్లల తయారీ కంపెనీ)లో సెక్యూరిటీ సిబ్బంది మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళా ఉద్యోగులు తమ పిల్లలతో కలిసి గురువారం రాత్రి కంపెనీ గేటు బయట బైటాయించారు. కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల సెక్యూరిటీ సిబ్బంది భద్రత పేరుతో ఒళ్లంతా తడుముతున్నారని, ఒంటిపై ఎక్కడపడితే అక్కడ చేతులు వేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, టాయిలెట్ కి వెళ్తే వెనుక నుంచి వచ్చి ఫోటోలు తీస్తున్నారని పలువురు మహిళా ఉద్యోగులు ఆరోపించారు. గత కొంతకాలంగా సెక్యూరిటీ సిబ్బంది ఇలానే వ్యవహరిస్తున్నారని, కనీసం మహిళా సెక్యూరిటీని పెట్టకుండా మగవాళ్లతో తమను చెకింగ్ చేస్తున్నారని, సెక్యూరిటీ సిబ్బంది ప్రవర్తన పై కంపెనీ ఎండీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలో పని చేస్తున్నా ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమను బయటకు పంపడం లేదని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మహిళలు పిల్లలతో చలిలోనే రాత్రంతా బైఠాయించారు. మహిళలకు గ్రామస్తులు మద్దతు తెలిపారు. కంపెనీ ఎండి శోభారాణి మహిళా ఉద్యోగులు, గ్రామస్తులతో మాట్లాడడానికి ప్రయత్నించినప్పటికీ ఆమె పట్టించుకోలేదు. ఈ విషయమై విలేకరులు ఎండి శోభారాణిని వివరణ అడిగేందుకు ప్రయత్నించగా దురుసుగా మాట్లాడుతూ వివరణ ఇచ్చేందుకు నిరాకరించారు.

ఉర్సుకు సిద్ధమైన దర్గా

దంతాల కుటుంబీకుల నుంచి గంధం రాకతో ప్రారంభం

నవతెలంగాణ -సూర్యాపేటరూరల్

జాన్ పహాడ్ దర్గా ఉర్సు తరహాలో సూర్యాపేట మండలం పరిధిలోని కాసరాబాద గ్రామ శివారులో 50 ఏండ్ల చరిత్ర గల హజ్రత్ సయ్యద్ జాన్ పాక్ షాయిద్ షా, మోహిన్ షా (దంతాల దర్గా) ఉంది. ఈ ప్రాంతంలో కొన్నేండ్లుగా దర్గా సంతాన దర్గా గా విరాజిల్లుతుంది. దర్గా వద్ద కోరిన కోరికలు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉర్సు నిర్వహించనున్నట్టు దంతాల కుటుంబ సభ్యులు తెలిపారు. దంతాల కుటుంబం నుంచి దర్గాకు గంధం రాకతో ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. దర్గా వద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉర్సు ను మండల ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కాసరబాధ గ్రామ శివారులో ఉన్న దంతాల దర్గ వద్ద ఉర్సు ఉత్సవాలు గత ఆరు సంవత్సరాలుగా నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండగ తర్వాత రెండవ శుక్రవారం రోజు దర్గా వద్ద ఉత్సవాలను నిర్వహిస్తారు. ఉరుసు ఉత్సవాలను దంతాల కుటుంబీకులు కసరాబాద్ గ్రామం నుండి గంధాన్ని తీసుకురావడంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. గతంలో లో ఇదే కుటుంబానికి చెందిన దంతాల తిరుపతమ్మకు దేవుడు వచ్చి ఇక్కడ జానపాడు దర్గా ఏర్పాటు చేయాలని అనడంతో అప్పటినుండి ఆ కుటుంబీకులు అక్కడ అ దర్గాను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు పరిసర గ్రామ ప్రజలు ప్రతి శుక్రవారం దర్గా వద్దకు చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేకంగా సంతానం లేని వారు దర్గాను దర్శించుకుని వారం వారం ప్రత్యేక పూజలు చేస్తే సంతానం కలుగుతుందని పరిసర ప్రాంత ప్రజల నమ్మకం దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో సంతాన దర్గా విరాజిల్లుతుంది. ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు దంతాల వెంకన్న. రమేష్. దంతాల కుటుంబీకులు తెలిపారు.



విద్యార్థులు, యువతరాజ్యాంగ పీఠిక ప్రమాణం

నవతెలంగాణ -రామన్నపేట

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని దుబ్బాక గ్రామ భగత్ సింగ్ యూత్, మునిపంపుల గ్రామ చేగువేర యూత్ ఆధ్వర్యంలో గురువారం రాజ్యాంగ పీఠికను జాతీయ పతాక ఆవిష్కరణ సందర్భంగా విద్యార్థులు, యువత చదివి ప్రమాణం చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతీ పౌరుడి భాధ్యత అని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు రాజ్యాంగమే ప్రస్తుతం ప్రదాన ఆధారమైందన్నారు. దుబ్బాకలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాపోటీలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్, నాయకులుకంబాలపల్లి సాయి చరణ్, పుట్టల ఉదయ్, గట్టు మళ్ళికార్జున్, జంపాల దినేష్, బత్తిని సందీప్, దామేర వంశి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బీజేపీ సభ్యులు నిరుడు లింగస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం ఆ పార్టీజిల్లా నాయకులు శేపూరి రవీందర్ కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గార్ధసు సురేష్, దళిత మొర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మసం శ్రీను, చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై నవీన్ కుమార్‌కు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ -నేరేడుచర్ల

బెస్ట్ ఎంప్లాయ్‌గా నేరేడుచర్ల ఎస్సై ఎం.నవీన్ కుమార్ గురువారం అవార్డు అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అవార్డు అందుకున్న ఎస్సై నవీన్ కుమార్ ను పలువురు పుర ప్రముఖులు, నాయకులు అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ- సూర్యాపేటరూరల్

ఉదయించే సూర్య కిరణాలను ఆపతరమా...జగదీష్ అన్న అభివృద్ధిని సూర్యాపేటలో ఆపగలమా అని జెడ్పీటీసీ జీడి బిక్షం అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జీఏఆర్ కప్, సూర్యాపేట నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్య,వైద్యంతో సమానంగా క్రీడలను సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మా నాగేందర్, ఎంపీటీసీ అలివేలు, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ శంకర్, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

కాంగ్రెస్ త్యాగాలతోనే స్వాతంత్ర్యం వచ్చింది

డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

నవ తెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు .గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి.అంజద్ అలి ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మెన్ తండు శ్రీనివాస్ యాదవ్,పీసీసీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ బెంజరపు రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, జిల్లా ఐ.ఎన్. టి.యు.సి వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుంటి సైదులు ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాసా రంగయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నాగుల వాసు, రుద్రంగి రవి,అక్కేనపల్లి జానయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు .తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై వై.ప్రసాద్ , పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మెన్ కనకటి వెంకన్న ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారుని ఆశ్రిత పశు వైద్యశాలలో డాక్టర్ రవి బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య విజయ మేరీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీన నాగార్జున ప్రభుత్వం నాగార్జున ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి వెంకట్ గౌడ్ సమతాపారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగులు మీరా లతోపాటు అన్ని గ్రామాల సర్పంచులు వివిధ కుల సంఘాల అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ వివిధ పార్టీల రాజకీయ వివిధ రాజకీయ నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

నవతెలంగాణ -తుంగతుర్తి

నిరుపేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన రమేష్ కు రూ. 32వేలు,తూర్పుగూడెంకు చెందిన ఎల్లయ్యకు రూ.60వేలు, జి. మల్లయ్య కు.60వేలు, వెంపటి గ్రామానికి చెందిన ఎస్.రమణకు రూ.32వేలు, వెలుగుపల్లి గ్రామానికి చెందిన మురళికి రూ.60వేలు, రావులపల్లి ఎక్స్ రోడ్ తండాకు చెందిన బి.గోవిందు రూ.22వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు గొప్ప వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, నాయకులు గునిగంటి యాదగిరి, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని రమేష్ గౌడ్, తడకమల రవికుమార్, వెంకటేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్లకు వేతనాలు సమకూర్చిన ఎంపీటీసీ

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని సర్నేనిగూడేం గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండావిష్కరణ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి 30 వేల రూపాయల వేతనాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్నే రాణి, వార్డు సభ్యులు మల్లయ్య, అనిల్ రెడ్డి, శేఖర్ రేడ్డి, గంగాదేవి జంగయ్య, నకిరేకంటి కుమార్, నిల్ల ధమోదర్, వేంకటేష్, గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం, అల్పాహారం కోసం గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 15 వేల రూపాయలు, ఈడెం శ్రీనివాస్ 5వేల రూపాయల ఆర్థిక సహాయంఅందజేశారు. మండలంలోని నిదానపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిదానపల్లి గ్రామస్తుడైన మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి గురువారం పాల సెంటర్ వద్ద జెండాను ఎగురవేసి, అనంతరం రైతులకు పాల క్యాన్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలల ఏర్పాటుచేసిన ఆటల పోటీలకు బహుమతులను ఎడ్ల వెంకటరెడ్డి వారి నాయనమ్మ కీర్తిశేషులు ఎడ్ల యాదమ్మ పేరు మీదుగా విద్యార్థులకు అందజేశారు. గురువారం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల ,పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. బహుమతుల దాత ఎడ్ల వెంకట్ రెడ్డిని ఎస్ఎంసి చైర్మన్ ఉడుత మహేందర్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపీటీసీ ఉడుతా శారద ఆంజనేయులు యాదవ్, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ లో దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా భీమ్ సింగ్ నాయక్

నవతెలంగాణ- తుంగతుర్తి



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ మండల పంచాయతీ అధికారి అవార్డు అందుకున్న ఆంగోత్ భీమ్ సింగ్ నాయక్ కు ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. భీమ్ సింగ్ నాయక్ ప్రస్తుతం తుంగతుర్తి ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భీమ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలి

నవతెలంగాణ - మద్దిరాల

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు పిలుపు నిచ్చారు.పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఆదేశానుసారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం జాతీయ జెండా తోపాటు కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించిమాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వప్న మండలం యువజన అధ్యక్షులు మామునూరి ఉపేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పెద్ద వెంకన్న అమృతములు మండల యువజన ఉపాధ్యక్షులు సాగర్ గణేష్ మహేష్ శ్రీను సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు


భువనగిరి

భువనగిరిరూరల్ : భువనగిరి మండల వ్యాప్తంగా గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య హాజరయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో నాగార్జున రెడ్డి, డీసీపీ కార్యాలయంలో డీసీపీ నారాయణరెడ్డి, రూరల్ పోలీస్ స్టేషన్లో హెచ్ఐ హెచ్ రాఘవేంద్ర గౌడ్, మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిలుగు కవితా సతీష్ పవన్, ఏదునూరి ప్రేమలత మల్లేశం, ఉగాది యశోద, చిన్నం పాండు, తంగళ్ళపల్లి కల్పనా శ్రీనివాసచారి, నోముల పద్మా మహేందర్ రెడ్డి, నానం పద్మ కృష్ణ గౌడ్, గుండు మనిష్ కుమార్ గౌడ్, రాంపల్లి నగేష్ గౌడ్, ఎడ్ల రాజిరెడ్డి, బొమ్మరపు సురేష్, చిందం మల్లికార్జున్, కడమంచి ప్రభాకర్, మాకోల్ సత్యం యాదవ్, మద్ది బుచ్చిరెడ్డి, పాడాల అనిత వెంకటేష్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, సామల వెంకటేశం, రాంపల్లి కృష్ణ గౌడ్, రాసాల మల్లేష్ యాదవ్, కంచి లలిత మల్లయ్య, బొక్క కొండల్ రెడ్డి, పాశం శివానంద్, మట్ట పారిజాత శంకర్ బాబు, గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, గుగులోతు సుజాత గోవర్ధన్ , చందుపట్ల సింగిల్ విండో చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి, భువనగిరి సింగిల్ బండ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,స్వచ్ఛంద సంస్థల నాయకులు, వివిధ గ్రామాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నుచ్చు నాగయ్య యాదవ్, ఎడ్ల రాజేందర్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, గాదె అంజి పటేల్, గౌరారం నరేష్, పుట్టా వీరేష్, సురేష్ పాల్గొన్నారు.

భువనగిరి రాక్ క్లైమ్బింగ్ స్కూల్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా, భువనగిరి ఖిల్లా పై 150 ఫీట్లు ఎత్తు మీద ఉన్న జిప్ లైన్ మీదుగా 30 45 అడుగుల అతిపెద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇప్పటివరకు జిల్లాలో ఇంత పెద్ద జాతీయ పతాకాన్ని గాలిలో ఆవిష్కరించడం గర్వకారణంగా ఉందని రాక్ క్లైమ్బింగ్ స్కూల్ శిక్షణ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ జాతీయ పతాకవిష్కరణలో మేనేజర్ రాకేష్, అన్విత ,అస్పృహ, రాను, నవీన్, విష్ణు తేజ ,బన్నీ, ఖిల్లా గైడ్ వినోద్ పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం, చందుపట్ల కురుమ సంఘ ఆవరణలో అధ్యక్షులు చిన్నం బాలేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మంగ సిద్దులు కార్యదర్శి కంకల నరేష్ ,డైరెక్టర్లు చిన్నం వెంకటేష్,చిన్నం పద్మ, సుబ్బురు రాములు, సుబ్బురు పూలమ్మ, వెటర్నరీ డాక్టర్ భూష బోయిన నరసింహ, గ్రామ సర్పంచ్ చిన్నం పాండు, సంఘ సభ్యులు సుబ్బురు బీరప్ప , తదితరులు పాల్గొన్నారు

అడ్డగూడూర్ : 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ పార్టీ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో స్థానిక ఎస్సై ఉదయ్ కిరణ్ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య , సహకార బ్యాంకు కార్యాలయంలో బ్యాంకు చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాల్యంల త్రివేణి, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రహీమున్నీసా, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కడియం సోమన్న , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ ఉపసర్పంచ్ రన్ ధీర్ రెడ్డి, ఎంపీటీసీ పెండ్యాల భారతమా, వార్డు సభ్యులు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీ ఓ ప్రేమలత, డిప్యూటీ తహసిల్దార్ సత్యం, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దేవి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంటి పెళ్లి రామచంద్రు, పిల్లి గంగయ్య, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, చౌల్లగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ యాదాద్రి జిల్లా. యూనియన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యాదాద్రి జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు పడిగం యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అమర్నాథ్ ,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు జే వెంకటేష్ , జిల్లా ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి , భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకిల్ బెగ్ , డివిజన్ కార్యదర్శి టి రమేష్ రెడ్డి డివిజన్ అదనపు కార్యదర్శి గుణగంటి బాబుగౌడ్ పాల్గొన్నారు.

పద్మశాలి భవనంలో పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. అందులో భాగంగా మార్కండేయ జయంతి ఉత్సవంలో వేషధారణలతో అలరించినటువంటి పద్మశాలి కుల బాంధవులను ఘనంగా సత్కరించుకున్నారు. గాయత్రి వేషధారణతో అలరించినటువంటి ముసునూరు సంధ్యకు నవీన్ కు విష్ణువులకు తగిన పారిషోత్తకం పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎలగందుల కాంతయ్య అర్బన్ కాలనీ గౌరవాధ్యక్షులు పాల్గొన్నారు బడుగు నరసింహ భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులు అల్లే బా లింగం పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్ పాల్గొన్నారు.

ట్రాన్స్పోర్ట్ వాహనాలు నడిపిస్తున్న డ్రైవర్ లు అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని భువనగిరి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య అన్నారు.


భువనగిరిరూరల్



అడ్డగూడూరు

గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భువనగిరి కొత్త బస్టాండ్ ఎదురుగా రేణుక ఎల్లమ్మ తల్లి భువనగిరి టు ఘట్కేసర్ రూట్ ఆటో యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ను భువనగిరి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డుపై ట్రాఫిక్ కి అంతరాయం కలిగించకుండా క్రమశిక్షణగా తమ ఆటోలను నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, ఆదిమూలం బాబు, షరీఫ్, తక్కల్లా పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి జాతీయ పతాకవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ నోముల పరమేశ్వర రెడ్డి ,గ్రంథాలయ చైర్మెన్ జడలు అమరెందర్ ,కొల్పుల అమరెందర్,ఎంపీపీ నరాల నిర్మల జడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య వైస్ చైర్మన్ మహేందర్ నాయక్ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



బైరపాక సాహిత్యం భావి తరాలకు ఆదర్శం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

యువకవి, రచయిత బైరపాక సాహిత్యం భావి తరాలకు ఆదర్శమని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. పోరెడ్డిరంగయ్య అన్నారు. గురువారం బైరపాక రచించిన ఆకలి మంటల పుస్తకాన్ని స్థానిక బాలుర హైస్కూల్ ఆవరణలో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు. బైరపాక స్వామి దంపతులు జనగాం ఉపేందర్ రెడ్డికి శాలువా, తాంబూలాలతో గ్రంథాన్ని అంకితం చేశారు. ఈ సందర్భంగా డా. పోరెడ్డి రంగయ్య మాట్లాడారు. నిరంతరం కవితా సాధన చేస్తూ బైరపాక స్వామి సాహిత్య రంగంలో విశేష కృషి చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. ఇప్పటికే నాలుగు గ్రంథాలు బైరపాక కలంలోంచి విశ్వఘోష- 2011 (దీర్ఘకావ్యం), తెలుగు పతాక- 2013(కవితా సంపుటి), బతుకమ్మ-2016, (ఉయ్యాల పాట), తెలంగాణ పల్లె పాట- 2018(కవితా సంపుటి) వంటి పుస్తకాలు స్వామి కలంలోంచి వచ్చినవని చెప్పారు. ముందుగా ఆలేరు ప్రభుత్వ బాలుర హైస్కూల్ 1968, 69 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు.మంద సోమరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కుడుదల నగేష్, మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి, గ్రంథ అంకిత స్వీకర్త జనగాం ఉపేందర్ రెడ్డి, కవి, రచయిత బైరపాక స్వామి, కాంగ్రెస్ మోటకొండూర్ మండల అధ్యక్షులు ఎల్లముల సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నారాయణ, నీలం పద్మవెంకటేష్, ఎం ఏ ఎజాస్, సిరిగిరి సాగర్, ఆరె ప్రశాంత్, ఉపాధ్యాయులు, 1968, 69 పూర్వ విద్యార్థులు, సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు

వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -బొమ్మలరామరం

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంతోపాటు, మండలంలోని మల్యాల, సోలిపేట,తిమ్మాపూర్, గోవిందు తండా,హజీపూర్ గ్రామాల్లో ఆయన వాటర్ ప్లాంట్ ప్రారంభించి వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. హజీపూర్ గ్రామానికి చెందిన నాచారం నరేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయడానికి బీర్ల ఫౌండేషన్ ఏర్పటు చేశామని,నియోజకవర్గంలో నాలుగు అంబులెన్స్ ఏర్పాటు చేసి సేవ అందించామన్నారు.అలాగే కరోన సమయంలో కూడా ప్రతి గడపకు కూరగాయలు, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. అందరికీ అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్,సీనియర్ నాయకుడు భగవంత రెడ్డి,ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందరాజు గౌడ్,బొమ్మలారామరాం సర్పంచులు మహేష్,శ్రీనివాస్, కవిత వెంకటేష్,ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, ఈదమ్మ,శ్రీహరి గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్ పైలట్,జూపల్లి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ నాయకులు సలీమ్,సత్య నారాయణ, భాను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై అశోక్‌కు ప్రశంసాపత్రం

నవ తెలంగాణ -బొమ్మలరామరం

చిన్న చిన్న మనస్పర్థల కారణంగా బంధాలను దూరం చేసుకోవద్దని ఉమెన్ పీస్ ఎస్సై దేశెట్టి అశోక్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్ లో 845 కుటుంబాలకు కౌన్సిలింగ్‌లు నిర్వహించి 744 కుటుంబాలను రాజీ చేసినందుకు కృషి చేశారు. జిల్లా తరపున ప్రతిభ కనబరిచినందుకు గాను ఎస్సై అశోక్ ను జిల్లా కలెక్టర్,డీసీపీ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.మర్యాల గ్రామానికి చెందిన దేశెట్టి అశోకు ప్రశంసా పత్రాన్ని అందుకున్నందుకు గ్రామ ప్రజలు అందరూ అభినందనలు తెలియజేశారు.



ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాక గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి గ్రామ పంచాయతీ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి. ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంగి సత్తమ్మ కు రూ.7,500, చెన్నారం పద్మకు రూ.5000 మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహ,వార్డు నెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ మత్స్యగిరి పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తిరునగిరి శ్రీనివాస్ కు ఉస్మానియాలో డాక్టరేట్ రావడంతో మండల కోపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ, పిఎసిఎస్ డైరెక్టర్లు సాగర్ రెడ్డి, నరసింహులు, బిక్షపతి ,సిద్ధులు, మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాల క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్ .

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో పాల సెంటర్ చైర్మన్ కొలనుపాక సత్యనారాయణ పాల సంఘం సభ్యులకు పాలక్యాండ్లను గురువారం అందజేశారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నరసింహారెడ్డి , రాజనందన్ రెడ్డి ,రాములు, రాంనర్సయ్య, ఉప్పలయ్య ,స్వామి ,భాగ్యలక్ష్మి, యాకయ్య, పాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నాంపల్లి

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నాంపల్లి మండలంలో జాతీయ జెండాలను ఎగురవేసి, స్వీట్లు పంచి, విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో



పురవీధులలో తిరుగుతూ నినాదాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలల వేయగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, స్త్రీ శక్తి కార్యాలయంలో స్త్రీ నిధి రాష్ట్ర, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గాలెంక ఇందిర, పసునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మండల విద్యాధికారి గురువా రావు, నాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే.సంజీవరావు, నాంపల్లి గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ షేక్ అస్రాబి చాంద్ పాషా, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి విజయ శ్రీ, మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, కుంభం జయవర్ధన్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు గాలెంక గురుపాదం, కర్నాటి నాగరాజు, పిఏసిఎస్ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, వార్డు సభ్యులు గాదెపాక వేలాద్రి, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కుంభం చరణ్ రెడ్డి, కామనబోయిన శ్వేత, దేవి రెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నాంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి హాజరై జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానగంటి వెంకన్నగౌడ్, యువజన నాయకులు గడ్డం శ్రీను, నాంపల్లి వార్డు సభ్యుడు గాదెపాక వేలాద్రి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాంపల్లి సంజీవ, మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ చాంద్పాషా, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు నాంపల్లి నారయ్య, కోరే సాయిరాం, నాంపల్లి గిరి, కోనేటి సాయి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ విఠల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్సై సైదాబాబు, కానిస్టేబుల్స్ గణేష్, యాదయ్య, వహీద్, రవి, సైదులు, శ్రీకాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

మర్రిగూడ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం 74 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, కాడి కొండల్, పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పిట్టల శ్రీను చిలువేరు వెంకటేష్, ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య, గొరై నరసింహ, రాజేందర్ నాయక్, పరుశురాం, పెద్దయ్య, జమ్ముల వెంకటేష్, ఎలిమినేటి సత్తిరెడ్డి, మేతరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో...

మర్రిగూడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్రెడ్డి, జెడ్పిటిసి పాశం సురేందర్రెడ్డి, ఎస్సై సైదా బాబు, ఎంపీడీవో జె. వెంకటేశ్వరరావు, డీటీ తారక రామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, ఆర్ఐ బషీర్, వైస్ ఎంపీపీ కట్యూకరు వెంకటేశం, దళిత బంధు డైరెక్టర్ లపంగి నరసింహ, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, పత్రికా విలేకరులు, కార్యాలయ సిబ్బంది మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో గురువారం 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలు ఎంపీటీసీలు, సెక్రటరీలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు, యువకులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.రోగులకు నాణ్యమైన మందులు అందించాలి

నల్లగొండ కలెక్టరేట్ : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వీసీ గోపాలరెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఈసీ మెంబర్ లు సోమ రమేష్, డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ అంజిరెడ్డి, ఆచార్య అల్వాల రవి, డాక్టర్ మిరియాల రమేష్, ఆచార్య రేఖ, డాక్టర్ హరీష్, డాక్టర్ దోమల రమేష్, పీడీలు మురళి శ్రీనివాసరెడ్డి, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మల్ల మధు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో....

గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్జీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ సయ్యద్ మునీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు



బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంతటి శ్రీనివాసులు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదిగోని శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్యాంసుందర్ యాదవ్, వీరెల్లి చంద్రశేఖర్, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, పాలకూరి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్రెడ్డి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమిదే సుమన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఎంపీ ఉత్తంకుమార్రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత వెంకటయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి,సూరెడ్డి సరస్వతి, నాయకులు పనస శంకర్, అల్లి సుభాష్ యాదవ్, ముంతాజ్, పుట్ట కోటయ్య,చింత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ :గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .ముందుగా జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జండా లను ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్లో ఎస్ఐ పెద్దపంగబాబు, తాహసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ పాండునాయక్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అస్గర్ అలి, కేజీబీవీలో ఎస్ఓ స్వేత, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, మేగ్యతండాలోసాజీ భిక్ష నాయక్ జాతీయ జండాలను ఎగురవేశారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఆంగోత్ భగవన్ నాయక్ ఎంపిఓ పద్మ ,మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రహీం, పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి ఎంపిటిసి రామనర్సమ్మ ,నాయకులు శాగం అంజిరెడ్డి, శాగం కోటిరెడ్డి,అల్లి పెద్దిరాజు మహిళ నాయకురాలు జంగాల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు .మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్



వెంకటేశం ,మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ దేవిక, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుచరిత, కోపరేటివ్ సొసైటీలో రాములుగౌడ్ మండలంలోని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జెడ్పిటిసి ఇరుగు మంగమ్మా వెంకటయ్య వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి,సర్పంచులు అంకెపాక రాజు, చిర్ర మల్లయ్య, నామిరెడ్డి కరుణాకర్ రె డ్డి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, ఝాన్సీ ప్రవీణ్ ,కృష్ణవేణి సుమన్ , ఎంపీటీసీలు శ్రీరామ్ రెడ్డి, పల్ల వీరయ్య, చైతన్య, లలిత, కార్యదర్శులు, ప్రభుత్వ సిబ్బంది,వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కేతపల్లి : కేతపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో పరిశ్రమలలో వివిధ గ్రామపంచాయతీలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ డి.వెంకటేశ్వర్లు, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం.అనిల్ రెడ్డి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్చన, పీఏసీఎస్ లో సీఈఓ వడ్డే నరసయ్య విద్యుత్ సబ్స్టేషన్లో ఏఈ గాబ్రెల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొప్పని స్వర్ణలత, ఎంపీపీ పెరుమాల శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర : పెద్దవూర మండలంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిండెంటు హఫీజ్ ఖాన్, తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులుగౌడ్, మహిళ సమాఖ్య భవనంలో ఏపీఎం విజయకుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నగేష్, విధ్యావనరుల కేంద్రంలో ఎంఈఓ బాలునాయక్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ సందీప్రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పరమేష, ట్రాన్స్కో కార్యాలయంలో ఏఈ దాసయ్య, సబ్ డివిజన్ కార్యాలయంలో డీఈ వేణు, స్థానిక పంచాయతీ కార్యాలయం లో కార్యదర్శి డాకు నాయక్, జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నోడల్ అధికారి శ్రీనివాస్ త్రివర్ణ భారత జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, అధ్యక్షుడు జటావత్ రవినాయక్, ఎంపీటీసీలు జాటావత్ జ్యోతి కృష్ణ, కృష్ణారావు, డైరెక్టర్లు శ్రీను నాయక్, కిషన్ నాయక్, కర్నాటీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ :చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జాతీయ జెండాను మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మున్సిపాలిటీ చైర్మెన్, కమిషనర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పందిరి గీత రమేష్, సిలివేరు మౌనిక శేఖర్, జిట్ట పద్మ బొందయ్య, రేముడాల లింగస్వామి, జమగండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, కాకులారపు బొర్రారెడ్డి గంట శ్రీనివాస్ రెడ్డి పొన్నం లక్ష్మయ్యో ఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరికీ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 1950 జనవరి 27న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అప్పటి నుండి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి మరువలేదని భారత రాజ్యాంగ విశిష్టతను ప్రతి పౌరుడు తెలుసుకొని మహనీయుల బాటలో నడవాలని ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ దేశ ప్రగతిని పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నయాబ్ తహసిల్దార్ రాగ్యా నాయక్, మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రఫీద్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో...

ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లాజర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మరల అలివేలు రామిరెడ్డి, ఎంపిటిసి లు పెద్ద బోయిన సత్తయ్య, గొలనుకొండ దశరథ, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో....

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా హెచ్ఎం మాధవి జాతీయ జెండా ని ఆవిష్కరించడం జరిగింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వల రకాల క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విజేతలందరికీ బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు, ఎమ్ ఈ వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నార్కట్పల్లి సిఐ శివరాం రెడ్డి జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎన్ ధర్మ ,మహిళా ఎస్సై అనిత, ఏ ఎస్ ఐ జాన్ రెడ్డి కానిస్టేబుళ్ల వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో



ఎందరో మహనీయులు ప్రాణం సైతం లెక్కచేయకుండా అనేక ఉద్యమాలలో పాల్గొన్న మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు నడవాలని ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షంగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహనీయుల వేషాదరణ వేసిన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాలలో విద్యార్థులతో డాన్స్, ఉపన్యాసం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్ , ఈద నిర్మల శరత్ బాబు , పాఠశాల చైర్మన్ పందుల లింగస్వామి , గ్రామ వార్డు సభ్యులు నరసింహ, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ ఆ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

చింతపల్లి :అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ కొండూరు భవాని పవన్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విశాలాక్షి, పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై ఈ.రమేష్, ఎంఈఓ కార్యాలయం ముందు ఎంఈఓ గురువారావు, వైద్యాధికారి శ్రీదేవి, ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిడిపిఓ లావణ్య కుమారి, అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల ముందు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు జెండా ఆవిష్కరించారు.

రోగులకు నాణ్యమైన మందులు అందించాలి

●సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు

నవతెలంగాణ-నల్లగొండ



రోగులకు నాణ్యమైన మందులు అందించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ బుద్ధవనం జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మానస మెడికల్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించి మాట్లాడారు. రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోగులకు నాణ్యమైన మందులు సరైన ధరలకు అందించినప్పుడే మెడికల్ షాపుకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమాని కంచర్ల మానస, ఏకాంబరాచారి, ఆకారపు వినయ్ శాస్త్రి, ఆర్ఎంపీ డాక్టర్లు కృష్ణారెడ్డి, డీఎస్ఎన్ చారి, బీఎస్.రాజు, కే.శ్రీనివాస్ నర్సిరెడ్డి, దొడ్డి రమేష్, రాపోలు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ గణన చేపట్టాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీసీ గణన చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జా జుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగం నరేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి భీమగోని మహేష్, భరత్‌గౌడ్, సాయి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి వేముల నరసింహ, వేముల సత్తయ్య, ఒడ్డగోని నరసింహ, పుల్లెంల శ్రీనివాసులు, బోయపల్లి శ్రీనివాసులు తదితరులున్నారు.

శివస్వాముల మహా పడిపూజ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మండల కేంద్రంలో ఆదివారం సంతోష్ నగర్ ఆవరణలో ఆవరణలో శివ స్వామి ఎలుగల కుమారస్వామి నిలయంలో వసంత పంచమి పురస్కరించుకొని, సరస్వతి దేవి జన్మదిన సందర్భంగా గురు స్వామి, గణపురం ఇంద్రదాస్ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో శివ స్వాములు మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. 12 మెట్లు ఏర్పాటు చేసి 12 జ్యోతిర్లింగాలను ఏర్పాటు తో పాటు మహా శివుడిని ఆవాహన చేశారు. దీపారాధన ,అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు యేలుగల కుమారస్వామి, బొడ్డు రమేష్ ,కొప్పు ఉమేష్, గంజి వెంకటేష్, రావులపల్లి సంతోష్ కుమార్, అయ్యప్ప గురు స్వామి మంగళంపల్లి నాగరాజు, భక్తులు చింతపండు పద్మజ వెంకటేష్, ఎలుగల స్వర్ణలత, వడగం లత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంతోనే ప్రజల కష్టాలు దూరం

నవతెలంగాణ-నకిరేకల్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభినయాన్ యాత్రను టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మాజీ సింగిల్ విండో మెంబర్ గార్లపాటి రవీందర్ , కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్ గౌడ్ , నగేష్ , యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్ , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , వరికుప్పల ముత్తయ్య పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారిని ప్రశ్నించిన కౌన్సిలర్లు

నవతెలంగాణ - భువనగిరి

74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భువనగిరి చెరువు కట్ట పైన ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని విస్మరించినందుకు 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ 23 వ వార్డు కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్ లు పతాకావిష్కరణ గావించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారిని గురువారం నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారం రోజుల క్రితమే గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్కడైతే పతాకావిష్కరణ గావిస్తామో అక్కడ తప్పనిసరిగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి పూలమాలంకరణ చేసిన తదనంతరం జండా ఆవిష్కరణ చేయాలని సర్కులర్ జారీ చేశారన్నారు. భువనగిరి పురపాలక సంఘ నిధులు 18 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసినటువంటి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డినీ కూడ నిలదీశారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం వల్ల అధికారులు నాయకులు ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో పదవులు చేపడుతున్న తరుణంలో గౌరవించాల్సిన ఉన్నతాధికారులే కిందిస్థాయి అధికారులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. నిలదీసిన తర్వాత అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడికి తీసుకువచ్చి పెట్టడం జరిగిందన్నారు. ఆ అంబేద్కర్ చిత్రపటాన్ని తీసుకువచ్చిన సందర్భంలో కూడా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ అధికారులు ఎవరూ కూడా అక్కడ ఉండకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు రత్నపురం బలరాం ఉదరి లక్ష్మి సతీష్ ఉదయగిరి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పచ్చల హేమలత జగన్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ కోలా దుర్గ భవాని గంగాధర్ పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే ,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,వైస్ చైర్మన్ రహత్ అలీ, ఎంపీపీ నల్లగా జాన్ యాదవ్, జెడ్పిటిసి మారుపాకుల అరుణా సురేష్ గౌడ్ ,డిఎస్పి నాగేశ్వరరావు, సిరందాసు కృష్ణయ్య, చింతపల్లి సుభాష్ ,పిఎసిఎస్ చైర్మన్ పళ్ళ ప్రవీణ్ రెడ్డి, టీవీ యాన్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ ,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఇన్చార్జి ఆర్డీవో వి. లీల ,పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాసు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు రాజు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,వైస్ చైర్మన్ రహత్ అలీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శర్మ, పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ లింగారెడ్డి, ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్. రామరాజు ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి. మల్లయ్య, బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం పూలమాలేసి గణ వేడుకలు నిర్వహించారు. అసెంబ్లీ ఇన్చార్జి రమావత్ రమేష్ నాయక్, అధ్యక్షులు ఎర్ర కృష్ణ ,డాక్టర్ రాజారావు, దయాకర్, ఇమ్రాన్ ,జాన్ ,శ్రావణ్ ,పాల్గొన్నారు .ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి ,కోశాధికారి పంగునూరు లింగయ్య, పాల్గొన్నారు. సిపిఐ పళ్ళ పర్వతరెడ్డి భవనంలో మండల కార్యదర్శి పి. కేశవరెడ్డి జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో దీప సుదర్శన్ రెడ్డి



,వల్ల మల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు ఎన్వీటి, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, అమర్ ,పిజె. శ్యా సన్, సురేష్, వేణుగోపాల చారి, క్రాంతి, సుజాత, జయలక్ష్మి, లావణ్య, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు. వెలుగు కార్యాలయంలో ఏపిఎం యాదయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు : జనవరి 26 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు,పాఠశాలలు, కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, మండల తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో పోరెల్ల సునీత, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైసీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగల నర్సింహ్మ, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, సర్పంచ్ చెనగోని సతీష్, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మునుగోడు : మునుగోడు మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయ ఎదుట జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.దీంతో వాడవాడల తివర్ణ పతాక జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ క్రిష్ణారెడ్డి,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో జానయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సతీష్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి అబ్దుల్ జమీర్,పిఏసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,ఆయా శాఖల కార్యాలయాల వద్ద ఆయా ఇంచార్జులు జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, ఎడిఎ యల్లయ్య, డిప్యూటి తహశీల్దార్ నరేష్, ఆర్ఐ దుర్గమహేశ్వరి, సీనియర్ అసిస్టెంట్లు రమణారెడ్డి ,సయ్యద్,ఎంపిటిసిలు బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, ఈద నిర్మల శరత్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, మండల కో-ఆప్షన్ సభ్యులు రఫిక్, గ్రామ కో-ఆప్షన్ సభ్యులు పాలకూరి నర్సింహ్మ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండల పరిధిలోని పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, అగ్రికల్చర్ అదేవిధంగా ఎంఆర్ఓ కార్యాలయాలలో 74వ గణతంత్ర దినోత్సవం అధికారులు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జితేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివ శంకర్, సీనియర్ అసిస్టెంట్ రేణుక, ఆర్ ఐ అక్బర్ అలీ, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది, ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, ఎంపీ ఓ రవికుమార్, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అగ్రికల్చర్ ఆఫీసర్ సైదా నాయక్, వ్యవసాయ కార్యాలయం సిబ్బంది, ఎస్సై నరేష్ కుమార్, ఏ ఎస్సై జాఫర్, హెడ్ కానిస్టేబుల్ అఫ్జల్, పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఎంపీడీవో బాలరాజురెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, స్థానిక పోలీస్ స్టేషన్ నందు సిఐ రవీందర్, ఎస్సై నారాయణరెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మహేందర్ రెడ్డి రైతు సేవ సహకార సంఘం కార్యాలయం నందు చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మందా సత్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ ఉషారాణి, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో మండల పరిధిలోని ఉన్నటువంటి 26 గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సర్పంచులు కార్యదర్శుల ఆధ్వర్యంలో మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, వైఎస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్, పసునూరి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీలు జగన్ నాయక్ ,రాణి రాజు, ఏపీఓ రామచంద్రయ్య నాయక్, వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి ,కోడిదాల వెంకటయ్య, బామండ్ల దుర్గయ్య, ఈవో వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టొర్నమెంట్‌ను ప్రారంభించిన కిషన్ నాయక్

నవతెలంగాణ-డిండి

డిండి మండల పరిధిలోని కిష్టాంపల్లి గేట్ సమీపాన నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టొర్నమెంట్ ను గురువారం పిసిసి సభ్యులు కిషన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, విద్యార్థుల జీవితాలలో ఆటలు కూడా ముఖ్యం అన్నారు. క్రీడలు ఆడటం వల్ల స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ మొదటి బహుమతి రూ. 25,116 రూ. కిషన్ నాయక్ ఇస్తు క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ రమావత్ జగన్ లాల్ నాయక్, పిసిసి సభ్యులు కేతావత్ బిల్యానాయక్, డాక్టర్ రవినాయక్, మండల పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, క్రీడ నిర్వహకులు వరికుప్పల శేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు జైపాల్ సింగ్ నాయక్, చిత్రం రమేష్, నేనావత్ లక్ష్మణ్ నాయక్ , అంకురి మల్లేష్, శివ కుమార్ వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ లింగస్వామికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు శివనేని గూడెంలో మాజీ ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రుద్రవరం లింగస్వామి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన సందర్భంగా శివ నేని గూడెంలో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ గురువారం సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చికిలిమెట్ల అశోక్, శిలుముల బాల్ రెడ్డి, రుద్రవరం దశరథ, రుద్రవరం పద్మ ఎర్ర సాని గోపాల్, పాల కృష్ణ, గణేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో గరుకు స్తంభం ప్రతిష్ఠాపన

ఆలేరుటౌన్ : ఆలేరు మున్సిపాలిటీలోని బహుదూర్ పేట .ఆరో వార్డుల సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలలో గోశాల వ్యవస్థాపక అధ్యక్షురాలు. జి మాధవి, ఉమ్మారెడ్డ ఆధ్వర్యంలో గరుకు స్థంభం వేద పండితులు శేషగిరిరావు నేతృత్వంలో ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల కమిటీ సభ్యులు ప్రముఖ డాక్టర్ గోవిందరాజుల కళ్యాణ్ రెడ్డి, జంపాల దశరథ, వట్టిపల్లి సిద్ది మల్లయ్య, జంపాల శ్రీనివాస్, కడకంచి శ్రీనివాస్, పరిష నరేష్, రాయపురం శ్రీనివాస్, వస్పరి ఐలయ్య, నర్సయ్య, బాలయ్య, వస్పరి స్వామి , వస్పరి బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సేవే లక్ష్యం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజాసేవే మా లక్ష్యం అని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్డు నందు వారి సొంత భవనంపైన నూతనంగా నిర్మించిన 'మన' ఆఫీస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీగా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమ సొంత నిధులు పేద ప్రజల కోసం పేద విద్యార్థుల కోసం నాలుగు కోట్ల రూపాయలకుపైగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల మండల పరిధిలోని చింతకుంట్ల ,గుమ్మడవెల్లి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యేటటువంటి మౌలిక వసతుల కల్పనకు , వైద్య ఆరోగ్య కేంద్రం నందు , రక్త పరీక్షలకు అవసరం అయ్యేటటువంటి వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు పేదలకు 24 గంటల వైద్య సేవలు అందించబోతుమన్నారు. తదితర సేవల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్ జగన్ నాయక్, ఎంపిటిసిలు రాణి రాజు, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, వసుకుల బక్కలయ్య, మల్లయ్య ,ఉపసర్పంచ్ ఏ కుల సురేష్ ,మంగ్యా నాయక్, సేవా నాయక్, వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.